# రాకాసి వేళ్లు

## కె.వి.యస్.యన్. మూర్తి

బుజ్ మార్గ్........

మధ్యప్రదేశ్ రాష్ట్రంలో బస్తర్ జిల్లాలో నాగరికతకు సుమారంగా వున్న ఆటవిక గూడెం.

అక్కడి ప్రజలకు మాయామర్మం తెలియదు. నాగరికత పెరుగుతోవున్న ప్రాంతాల్లో అడుగడుక్కీ కనుపించే మోసాలూ దోపిడీలూ....యిక్కడ మచ్చుకయినా కనిపించవు. ఇచ్చటి ప్రజలు ఎదుటి వ్యక్తిని నమ్మారో ప్రాణం పెడతారు. ఎదుటి మనిషిలో ఏమాత్రం వారికి నమ్మకం తగ్గినా ఆ మనిషిని నిలువునా చీరేస్తారు. అసలు నాగరికప్రజ ఆ గూడెంలోకి అడుగుపెట్టదు. వాళ్ళు ఆ చుట్టుప్రక్కల గూడెం మనుషుల్ని తప్ప నాగరిక జాతిని తమ గూడెంలోకి అడుగుపెట్టనివ్వరు.

చుట్టూ ఎత్తుగా పెరిగిన కొండలూ, వాటి మధ్య ప్రవహించే నదీజలాలూ, వింతయిన పక్షులూ; అరుదుగా కనిపించే రకరకాల మొక్కలూ, ఈ ప్రాంతానికి ఒక

వయిపున శోభను చూస్తూ వుంటే, దట్టమయిన శారదవులూ....క్రూరమృగ నిలయమైన యితర ప్రదేశాలూ ఈ ప్రాంతంచుట్టూ ఆవరించి అతి భీతావహతని గొల్పుతో వుంటాయి.

ఉదయం ఆరుగంటలయింది.....

సూర్యుని లేలేత కిరణాలు, ఎత్తయిన రాక్షసి వృక్షాల మీద పడి, అంతంత మాత్రంగా వున్న తమ తీవ్రతను కోల్పోయి, దిశలను మార్చుకొని, చెట్ల క్రింద గుండ్రటి, తెల్లనయిన నమూనాలను ఏర్పరుస్తోన్నాయి. వాతావరణంలో తేమ యింకిపోయి, వీస్తోన్న గాలుల్లో చలిని నింపుతోంది.

అప్పటికే ఆరంభమయిన పక్షుల కిలకిలా రావాలు వుధృతమయ్యాయి.

అది గూడానికి చాలా దూరంగా వున్న ప్రాంతం. అటువయిపు సాధారణంగా నరసంచారం వుండదు. ఆ ప్రాంతాన్ని సంబరాల కొలనంటారు. అక్కడ సంవత్సరానికి ఒక్కసారి ఆ చుట్టుప్రక్కలున్న ఆరుగూడేల వారు తమ ఆరాధ్య దైవమయిన దంతేశ్వరీదేవి సంబరం జరుపుకొంటారు. మిగతా మూడొందల అరవై నాలుగు రోజులూ ఆ ప్రాంతంవయిపు యెవరూ రారు. వచ్చారో వాళ్ళ ఆయువు మూడినట్లే. దంతేశ్వరీదేవి ఆ ప్రాంతంలో యేదో జంతురూపంలో సంచరిస్తో వుంటుందనీ, ఆ సమయంలో ఎవరయినా ఆమె కంట పడితే ఆమె వారి అంతు చూస్తుందనే వారి నమ్మిక. ఆ నమ్మికమాట ఎలా వున్నా ఆ ప్రాంతంమాత్రం చాలా భయంకరమయింది. బస్తర్‌లో వున్న క్రూరమృగాల్లో హెచ్చుశాతం ఆ ప్రాంతంలోనే వుంటాయి,

అటువంటి భయంకర వాతావరణంలో వాళ్ళిద్దరూ కులాసాగా కబుర్లు చెప్పుకొంటూ నడుస్తోన్నారు. దాదాపుగా మూడు రోజులనుండి విసుగూ విరామం లేకుండా నడుస్తూనే వున్నారు.

ఆ భీకరారణ్య మధ్యమంలో అతడికి ఆమె; ఆమెకు అతడు—తోడు.

అతని పేరు జయకర్—ఫార్మకాలజీలో రీసెర్చ్ చేస్తోన్నాడు. ఆమె పేరు మిత్రభాను. హౌస్ సర్జన్సీ చేస్తోంది. ఇద్దరూ బావామరదళ్ళు. ఈ వాళో రేపో పెద్దలు ఆశీర్వదించబోతోన్నారు.

బుజ్ మార్గ్ ప్రజలకు అనేకరకాలయిన పసర్లూ, మూలికల గురించి తెలుసు. వాళ్ళు తమకు తెలిసిన విష యాలను తమవరకే పరిమితం చేసుకొన్నారు. ఆ విషయం మరొకరికి తెలియటం యిష్టంలేదు—వారికి.

ఆ గూడెంలో కొయిలా జాతి ప్రజలు వైద్య వృత్తిని తరతరాలుగా కొనసాగిస్తోన్నారు. తమకు తెలిసిన విద్య తమ వారసునికి మాత్రమే వాళ్ళు తెలియచెబుతారు. గూడెంలో యే రోగొచ్చినా కొయిలారులే మందివ్వాలి. ఇదిగాక వీళ్ళకి మంత్రతంత్రాలు కూడా వచ్చు. అందుకే ఆ చుట్టుప్రక్కల వారికి కొయిలార్లు దైవాంశ సంభూతు లుగా లెక్క.

కొయిలారులు అతి భయంకరమయిన మనుషులు. వీరు అందరితోపాటు దంతేశ్వరీదేవిని ఆరాధించినా, వారి కులదేవత కొయిలామాత. ఆమెకు వారం వారం జంతు బలుల్నీ, నరబలుల్నీ యిచ్చి ఆమెను ప్రసన్నం చేసు కుంటూ ఉంటారు.

ఆ కొయిలారులు ఉపయోగించే పసరుల గురించి

తెలుసుకోవాలనే ఉద్దేశ్యంతో సరిగ్గా మూడు నెలల క్రితం వాశిష్టశాస్త్రి బుజ్ మార్గ్ బయలుదేరి వచ్చాడు. బయలుదేరేముందు జయకర్ ని తన గదికి పిలిచాడు. ఆయన జయకర్ కు రీసెర్చి గైడ్.

"మిస్టర్ జయకర్! కూర్చో!" అన్నాడు వాశిష్ట శాస్త్రి.

తమ ఆరు సంవత్సరాల సాహచర్యంలో ఆయన జయకర్ తో యెప్పుడూ అంత తాపీగా మాట్లాడలేదు.

జయకర్ కూర్చున్నాడు.

అప్పుడు వాశిష్టశాస్త్రి అతడికి బుజ్ మార్గ్ గురించి కోయిలారుల గురించి వివరంగా చెప్పాడు. "ఆ అమూల్య మయిన మూలిక రహస్యాలు ఒకరి సొత్తవటం మంచిది కాదు. ఆ కోయిలారుల చేతిలోనే ఆ రహస్యాలు ఉండి పోతే వారు వందమందికి ఉపకారం చెయ్యగలరు, వెయ్యి మందికి చెయ్యగలరు. ఆ రహస్యాలను మనం సంపాదించాలి, వాటిని విశ్వవ్యాప్తం చెయ్యాలి" అన్నాడాయన ఆవేశంగా.

"మరెలా సార్! మీరే చెబుతోన్నారు వారు తమ రహస్యాలను బయట పెట్టరని?" అన్నాడు జయకర్.

"అవును వారు బయట పెట్టరు. కానీ మనం తెలుసుకోవాలి. అందుకే నేను ఈ రోజే బుజ్ మార్గ్ బయలుదేరుతోన్నాను" అన్నాడు వాశిష్టశాస్త్రి.

"సార్! మీరు చేస్తోన్న పని ..."

"నాకు తెలుసు ప్రాణాపాయమని. అయినా నేను ఈ పని చెయ్యటానికి నిశ్చయించుకున్నాను. ప్రజోపకర మయిన రహస్యాలు భూస్థాపితం అయిపోవటానికి నా మనసంగీకరించటంలేదు."

"సార్! నేను మీకు చెప్పాల్సినంతటి వాడినికాను. -నీ...."

"చూడు జయకర్ నేను నిన్ను పిలచింది నాకు హిత ోధ చెయ్యటానికికాదు. నేను చెప్పేది జాగ్రత్తగా ను. నేను మూడు నెలలలోగా తిరిగి రాకపోతే నువ్వు ఈ భారాన్ని మొయ్యాలి. ఇది కోరరాని కోరిక అయినా, మీద ఉన్న నమ్మకంకొద్దీ అడుగుతున్నాను. చేస్తావు దూ!" అన్నాడు వాశిష్ట. అలా అంటోన్నపుడు అతడి ళ్ళు అశ్రుపూరితాలయ్యాయి.

"ఛ! ఎంతమాట మాస్టారూ! మీరు నిప్పుల్లో దూక న్నా దూకుతాను. మీకా సందేహం అవసరం లేదు" న్నాడు జయకర్.

"నాకు తెలుసయ్యా! నువ్వు నా మాటకు గౌరవం ుస్తావని. అందుకే నాకు తప్ప మరో మనిషికి తెలియని విషయాలన్నీ నీకు వివరించి చెప్పాను" అన్నాడు వాశిష్ట సంతోషంతో ఊగిపోతూ.

కానీ వారి సంభాషణంతటినీ ఒక వ్యక్తి పొంచివుండి విన్నాడని వారిద్దరికీ తెలియదు. తెలిసినట్లయితే ఈ రోజు యిన్ని కష్టాలు ఉండేవి కాదు.

"భామా!" పిలిచాడు జయకర్.

"ఏమిటి బావా?" బద్ధకంగా అడిగింది మిత్రభాను. ఆమె చాలా నీరసంగా ఉంది. నీడపట్టున హాయిగా పెరుగుతోన్న సుకుమారి యిలా అడవులనుపట్టి తిరగటం కష్టమేమరి.

ఇదే విషయాన్ని జయకర్ ఒకటి రెండుసార్లు ఆమెతో అంటే "బావా! నేను సీతకన్నా గొప్ప దాన్నా? రాముడి గురించి సీత ఎన్ని కష్టాల్ని పడిం

చెప్పు. నీ గురించి నేను ఈమాత్రం చెయ్యలేనా!" అనేసింది నవ్వుతూ.

"భానూ! బాగా వెలుగొచ్చేసింది. ఇక మనం ముందుకు వెళ్ళటం ప్రమాదం. చీకటిపడేవరకూ విశ్రాంతి తీసుకుని, చీకటిపడ్డాక మళ్ళీ బయలుదేరుదాం" అన్నాడు జయకర్.

మిత్రభాను సంతోషంగా నిలబడ్డచోటే కూలబడింది.

జయకర్ ఆ చుట్టుప్రక్కలనుండి ఎండు చితుకులను పోగేసుకు వచ్చాడు. వాటిని వెలిగించి పది నిమిషాల్లో కాఫీ తయారుచేశాడు. వేడివేడిగా కాఫీ త్రాగి మరో గంటలో వారిద్దరూ నిద్రలోకి జారుకున్నారు.

## 2

రాత్రి పదకొండు గంటలు దాటింది.

ఊరికి దూరంగా ఉన్న ప్రాంతం అది. అక్కడక్కడ విసిరి పారేసినట్టు, దూరదూరంగా ఉన్నాయి యిళ్ళు. అది ఇంకా క్రొత్తగా తయారవుతోన్న కాలనీ. ఇంకా కొన్ని ఇళ్ళు నిర్మాణంలో ఉన్నాయి. ఆ కాలనీ చివరగా అప్పుడే కట్టిన భవనం. బయటకు మామూలుగా కనిపించినా లోపల అనేక రకాలయిన అధునిక అమరికలున్నాయి.

ఆ భవంతిలో ఉన్న హాలులో కాలుగాలిన పిల్లిలా పచార్లు చేస్తోన్నాడతడు. ఎర్రబడ్డ కళ్ళు, రేగిపోయిన జుత్తు అతనిలో ఉన్న బాధను పైకి చాటి చెబుతోన్నాయి. అతడు నిముషనిముషానికీ గుమ్మంవయిపు చూస్తోన్నాడు. ఆలస్యాన్ని భరించలేనట్లు చిందులు తొక్కుతున్నాడు. ఆ క్షణంలో అతడిని చూసినవాళ్ళెవరూ— అతడో డాక్టరని గానీ, ఒక ప్రముఖ పారిశ్రామికవేత్త

కొడుకని గానీ—అనుకోరు. అతడో గూండాలా, కిడ్నే పర్ గా కనిపిస్తాడు.

సరిగ్గా పదకొండున్నర అవుతోందనగా గుమ్మం దగ్గర అలికిడయింది. "ఒరేయ్! సత్తిబాబూ! ఏమయిందిరా?" అన్నాడతడు లోపలకి వస్తోన్నతడిని చూసి.

"సారీరా! శేఖర్!" సత్తిబాబు రొప్పుతోన్నాడు.

"ఏమయిందో చెప్పి చావు!" శేఖర్ అతడి వంక అసహనంగా చూశాడు.

"ఆ జయకర్ గాడు దాన్ని ఎక్కడకో లేపుకు పోయాడు."

శేఖర్ దవడకండరాలు బిగుసుకున్నాయి. "ఒరేయ్! నీ అంతు చూస్తాన్రా!" మెల్లగా అన్నాడనుకున్నాడు శేఖర్. కానీ ఆ గొంతులోని తీవ్రతకు సత్తిబాబే కంగారు పడ్డాడు.

అతడికి ఆ క్షణంలో మిత్రుడికి ఏం కావాలో తెలుసు. గబగబ లోపలకు వెళ్ళాడు సత్తిబాబు. అలమార్లోంచి రాయల్ రిజర్వ్ తీశాడు. ఫ్రిజ్ లోంచి సోడాలు తీసుకువచ్చి టీపాయ్ మీద పెట్టాడు.

శేఖర్ వాటి వంక అయిష్టంగా చూశాడు.

"గురూ! నువ్వేం దిగులు పడకు. ఆ జయకర్ గాడి సంగతి నాకు వదిలెయ్!" అంటూ గ్లాసుల్లో ద్రవాన్ని వంపి, సోడా కలిపాడు.

"వాళ్ళెక్కడికెళ్ళారో తెలుసా?" అడిగాడు శేఖర్.

"లేదు గురూ! జయకర్ ఇంత తెగిస్తాడని అనుకోలేదు."

"ఛీఛీ పిచ్చినాయాలా! ఇందులో తెగించేది ఏముంది?

అందరూ ఇష్టపడినట్లున్నారు. ఇద్దరూ కలసి ఎక్కడికో వెళ్ళారు."

"మరో ఇంట్రస్టింగ్ విషయుం గురూ!"

"ఏమిటది?"

"జయాకర్ వాళ్ళ గయిడ్—వాశిష్టశాస్త్రి కూడా ఊళ్ళోలేడు."

శేఖర్ పెదాలమీద చిన్న చిర్నవ్వు నాట్యంచేసింది. కళ్ళలో అదోరకమయిన జీర చోటుచేసుకుంది. "వాశిష్ట శాస్త్రి!" అన్నాడు కసిగా.

"అయ్యో! అతని ప్రస్తావన తీసుకువచ్చి నీ మూడ్ పాడుచేశానా?" బాధపడ్డాడు సత్తిబాబు.

"లేదురా! సరయిన టయిముకే గుర్తు చేశావు."

సత్తిబాబు మౌనంగా ఉండిపోయాడు.

సరిగ్గా నాలుగు నెలల క్రిందట జరిగిన సంఘటన ఇది.

ఆ రోజు కాలేజీ వార్షికోత్సవాలు జరుగుతున్నాయి. మెడికల్ కాలేజీ విద్యార్థినీ, విద్యార్థులు దానిని ఓ పండుగులా జరుపుకొన్నారు. ఉత్సవాలు ముగిసేటప్పటికి రాత్రి బాగా పొద్దుపోయింది. మిత్రభానును 'ఇంటి దగ్గర దింపుతాను కారెక్క'మన్నాడు శేఖర్. అతని మీదున్న నమ్మకంకొద్దీ మిత్రభాను అతని అభ్యర్థనను మన్నించింది. కానీ ఆ నమ్మకం ఎంతోసేపు నిలబడలేదు.

కారును ఒక బంజరు దగ్గర ఆపి, మిత్రభానును తమకంగా చూశాడు శేఖర్. ఆమె జరగబోయేది వూహించింది. కానీ బెదిరిపోలేదు. తనమీద అతడు పట్టు సాధించేలోగా విజృంభించింది. అతనిని ఎడాపెడా వాయించేసింది. అతడు కోలుకొని పళ్ళు కొరికాడు. మరి కొంతసేపు ఆగితే యేమయ్యేదోగాని, అతడా మెను

దొరకబుచ్చుకొందుకు ముందుకు వచ్చేలోగా ఒక కారొచ్చి అక్కడ ఆగింది. కారులోంచి వాశిష్టశాస్త్రి క్రిందకు దిగాడు.

"అంకుల్!" అంటూ అతడిని పట్టుకొని బావురుమంది మిత్రభాను.

వాశిష్టశాస్త్రి, శేఖర్ చెంపలు పగులకొట్టేడు. జరిగింది జరిగినట్లుగా శేఖర్ దగ్గరనుండి రిటెన్‌గా కమిట్‌మెంటు తీసుకున్నాడు. అంతటితో ఊరుకొన్నా బావుణ్ణు. శేఖర్ ఇంటికి వెళ్ళి నానా హడావుడీ చేశాడు. శేఖర్ తండ్రి ఈశ్వరప్రసాద్ తన హోదానూ, పరువునూ మర్చిపోయి కనపడ్డవాళ్ళ కాళ్ళన్నీ పట్టుకొన్నాకగాని వాశిష్టశాస్త్రి తన పంతాన్ని వదలలేదు. పైగా శాస్త్రి, ప్రసాద్‌లు 'ఒరేయ్, ఒరేయ్,' అనుకునేంత స్నేహితులు. శేఖర్ విషయంలో శాస్త్రి స్నేహాన్ని కూడా లెక్క చెయ్యలేదు.

"నీకున్నలాంటి కొడుకే నాకూ వుంటే ముక్కలు క్రింద నరికి ప్రోగులు పెడుదును" అన్నాడు వాశిష్టశాస్త్రి.

ఆ సంఘటన జరిగిన దగ్గరనుండి శేఖర్‌కు యింట్లో అసలు గౌరవం లేకుండా పోయింది.

"ఒరేయ్ నా పరువును తీసేసిన శాస్త్రిగాడిని మామూలుగా వదలను. చూస్తూవుండు ముక్కముక్కలు చేసి పారేస్తాను" అన్నాడు శేఖర్.

సత్తిబాబు చిన్నగా నవ్వాడు. "అసలు విషయం వదిలేసి నువ్వు మాస్టారిమీద పడ్డావేమిటి?" అన్నాడు.

"అక్కడే ఉంది మెలిక. వన్ షాట్ త్రి బర్డ్స్.

వాశిష్ఠశాస్త్రి యెక్కడున్నాడో నాకు తెలుసు. మూడు నెలల క్రితం వాశిష్ఠశాస్త్రి ఈ ఊరు వదిలిపెట్టాడు. జయకర్‌ని కూడా అక్కడకే రమ్మన్నాడు. వీడు దాన్ని కూడా వెంటేసుకుని అక్కడకు వెళ్ళుంటాడు. మనం కూడా అక్కడకు బయలుదేరుదాం. శాస్త్రినీ, జయకర్‌నీ ఉడ్డులోలగిస్తాను. అది ఒప్పుకుని నా దారికి వస్తే పర్వాలేదు. లేకపోతే దాన్ని కూడా — పూర్తిగా అనుభవించి — ఏ జంతువుకో ఆహారంగా పడేస్తాను" అన్నాడు శేఖర్.

"మన ప్రయాణం ఎప్పుడు?"

"ఎప్పుడో ఎందుకు ఈ రాత్రే బయలుదేరుదాం. ఇంటికి వెళ్ళి కావలసిన సరంజామా అంతా తీసుకుని వస్తాను. నువ్వు కూడా తయారుగా ఉండు."

సత్తిబాబు అదోలా మొహం పెట్టాడు.

"ఏం నీకు రావాలని లేదా?"

"వుంది."

"మరెందుకు మొహం అలా పెట్టావు."

"ఈ రాత్రికి సుందరిని బుక్ చేశాను."

ఆ మాట వినగానే శేఖర్ నరాలు జివ్వుమని లాగాయి.

"మరి యింతసేపూ ఆ విషయం చెప్పలేదే?" విసుక్కున్నాడు శేఖర్.

"నిన్ను సర్‌ప్రయిజ్ చేద్దామని."

"సరే! ఒక పని చెయ్యి. నేను ఇంటికి వెళ్ళి వచ్చేదాకా దాన్ని ఇక్కడే ఉంచు."

"సరేగాని, నాదో చిన్న రిక్వెస్టు."

"ఏమిటది?"

"మనం చాలా దూరం వెళతాం కదా, బోరు డికొతే?"

"పూం బోరుకొడితే?"

"సుందర్ని కూడా మనతో తీసుకు వెళ్దాం!"

శేఖర్ రెండు నిముషాలు ఆలోచించాడు. "అది ఒప్పుకుంటుందా?" అన్నాడు.

"ఆవిడను ఒప్పించే పూచీ నాది" సత్తిబాబు హామీ ఇచ్చాడు.

"సరే!" అంటూ బయటకు వచ్చేశాడు శేఖర్.

అతనెక్కిన AHV 423 మారుతీ కారు ఊళ్ళోకి పరుగుతీసింది.

## 3

అర్థరాత్రి ఒంటి గంట దాటి పదినిముషాలయింది.

AHV 423 మారుతీ కారు నగరం నడిబొడ్డున ఉన్న ఖరీదయిన హోటల్ ముందు ఆగింది.

ఊరంతా ఆదమరచి నిద్రపోతోన్న వేళ ఆ హోటల్ ఇంద్ర భవనంలా వెలిగిపోతోంది.

అతడు కారు దిగాడు.

హోటల్ జవాను కారును పార్కు చేసి, తాళాలు అతనికి అందించాడు.

తాళాలు అందుకొని అతడు రిసెప్షన్ వయిపు కదిలాడు.

రిసెప్షనిస్టు అతడిని చూసి మందహాసం చేసింది.

అతడు ఆమె బుగ్గమీద చిన్నగా చిటిక వేసి ఒక కార్డును ఆమెకు అందించాడు.

రిసెప్షనిస్టు కార్డు అందుకుని చూసి, నూటఆరు అంది.

అతడు కార్డు అందుకొన్నాడు. ఆమెకు 'థాంక్స్'

చెప్పి మెట్లవయిపు వెళ్లాడు. ప్రక్కన లిఫ్టు ఖాళీగా ఉన్నా అతడు దానిని ఉపయోగించే ప్రయత్నం చెయ్యలేదు. తిన్నగా మెట్లెక్కి రెండో అంతస్తు చేరుకొన్నాడు. రూం నెం. నూటఆరు ముందు నిలబడి బజర్ నొక్కాడు.

రెండు నిముషాల తరువాత తలుపు తెరుచుకొంది.

లోపల పాతిక సంవత్సరాల యువకుడు కూర్చొని ఉన్నాడు. అతడి పేరు రాబర్టు. "కమిన్! బాగా ఆలస్యం చేశావు!" అన్నాడతడు.

"సారీ! లేటయిపోయింది" అన్నాడు AHV 428.

"పర్వాలేదు రండి. మీరు బిజ్ మార్గ్ యెప్పుడు బయలుదేరుతున్నారు?"

"రాత్రికే!"

"ఎనీ ప్రాగ్రస్!"

"ఏమీ లేదు."

"మనం చాలామంది దగ్గర అడ్వాన్సులు తీసుకున్నాం. డ్రగ్ రిలీజ్ కాకపోతే మన పరువంతా పోతుంది."

"పోనీ యేదో ఒక మందును మార్కెట్లో ప్రవేశ పెడితే?''

రాబర్టు అదోలా నవ్వాడు. "ఈ వృత్తిలో నిజాయితీ ఉండాలి. మనం కొందర్ని ఒక్కసారి మోసం చెయ్యొచ్చు. కానీ అందర్నీ ఎల్లకాలం మోసం చెయ్యలేము. మోసానికి అలవాటుపడితే చివరకు మీరు నన్నూ, మిమ్మల్ని నేనూ మోసం చేసుకోవల్సి వస్తుంది. కనుక నా దగ్గర మోసం అన్నమాట లేకండి" చాలా సౌమ్యంగా చెప్పినా రాబర్టు మాటలు సూటిగా వాడిగా ఉన్నాయి.

అతడు మౌనంగా వుండిపోయాడు.

"సారీ! మిమ్మల్ని బాధపెట్టినట్లున్నాను.

"పర్వాలేదు" అన్నాడు AHV.

"ఇంతకీ అసలు విషయం చెప్పారు కాదు."

"ప్రస్తుతం ఏమీ చెప్పలేను. అక్కడకు వెళ్తేగాని ఏ విషయం తెలియదు."

"ఇంతకీ మూలిక వాశిష్టశాస్త్రికి దొరికినట్లేనా?"

"ఆ విషయం తెలుసుకోవటానికే సుందరిని అతని మీద ప్రయోగిస్తున్నాను."

"ఎవరా సుందరి?"

"ఆమె క్వీన్ మేరీస్‌లో ఫైనల్ బి.ఎ. చేస్తోంది. శాస్త్రీ బ్రదర్. సత్తిబాబు—అని వాడితో ఎక్కువ చనువుగా ఉంటుంది. వాడిద్వారా పనిజరిపిస్తాను."

"మీరు ఈ విషయాన్ని సత్తిబాబుతో చెప్పారా?"

"లేదు. సత్తిబాబుకు నేను సుందరితో మాట్లాడినట్లు తెలియదు."

"ఒకవేళ ఆ సుందరి చెబుతుందేమో?"

"చెప్పదు."

"సరే కానివ్వండి."

అంతలో మళ్ళీ బజర్ చప్పుడయింది.

రాబర్ట్ మంచంమీద నుండి లేవకుండానే 'కమిన్' అన్నాడు.

ఇరవై సంవత్సరాల మెరుపుతీగ లోపలకు ప్రవేశించింది.

"సుందరీ...."

"అవును నేనే కబురు పెట్టాను. మీరిక్కడున్నారని తెలిశాక ఇక్కడకు వచ్చింది" అన్నాడు రాబర్ట్.

AHV వెన్ను జలదరించింది.

రాబర్టు అసాధ్యుడు. అతడిని తక్కువ అంచనా వెయ్యటం ప్రమాదం. తనకంటె నాలుగు ఆకులు యెక్కువ చదివాడు....

"నీ పేరేనా సుందరి?" రాబర్టు కళ్ళలో చిన్న తమకం.

"అవును" దానిని అందాలను దాచే ప్రయత్నం చేస్తోంది సుందరి. ఆమెకు శీలం మీద పెద్ద నమ్మకం, పట్టింపూ లేదు. కానీ AHV ముందు రాబర్టుతో చనువుగా వుండటానికి ఆమె సాహసించలేకపోయింది.

"ఏమన్నాడు సత్తిబాబు?" అడిగాడు రాబర్టు.

"నాలుగు గంటలకు ప్రయాణం" చెప్పింది సుందరి.

"సత్తిబాబు కాక ఇంకెవరు వస్తోన్నారు మీతో?"

AHV వయిపు చూసింది సుందరి.

రెండు నిముషాలు మౌనం.

"సరే నువ్వు చెయ్యాల్సిన పనులేమిటో తెలుసా?"

తెలుసునన్నట్లు తలూపింది సుందరి.

తర్వాత రాబర్టు లేచి బీరువా దగ్గరకు వెళ్ళాడు. బీరువాలోంచి చిన్న ప్రొజక్టర్ బయటకు తీశాడు. లైటాఫ్ చేశాడు.

సరిగ్గా అప్పుడే నెమ్మదిగా తలుపుతోసుకుని ఒక వ్యక్తి లోపలకు వచ్చాడు. చటుక్కున బీరువా చాటున నక్కాడు.

గదిలో వున్న ముగ్గురూ ఆ వ్యక్తిని గమనించలేదు.

రాబర్టు ప్రొజక్టర్ని ఆన్ చేశాడు.

బస్తర్ అడవులూ, బుజ్ మార్గ్—అక్కడి జంతువులూ, మనుషులూ, మొక్కలూ..........స్క్రీన్ అవుతోన్నాయి.

రాబర్టు అక్కడ ఏమేం పనులు చెయ్యాలో చెబుతోన్నాడు.

AHV, సుందరి అతడు చెప్పిదాన్ని శ్రద్ధగా వింటోన్నారు.

గదిలోకి ప్రవేశించిన ఆగంతకుడు కూడా ఆ సంభాషణ నంతా జాగ్రత్తగా వింటోన్నాడు.

దాదాపు పావుగంట తర్వాత రాబర్టు ప్రొజక్టరు ఆపాడు.

బీరువా దగ్గర ఉన్న వ్యక్తి చటుక్కున బాల్కనీలోకి జారుకున్నాడు. ఆ ప్రక్కనే ఉన్న చిన్న పిట్ట గోడను ఆధారంగా చేసుకుని ప్రక్క బాల్కనీలోకి దూకాడు.

రాబర్టు లైట్ ఆన్ చేశాడు.

బీరువా వయిపు చూసిన అతడి భృకుటి ముడిపడింది.

బీరువా ప్రక్కన ఎవరో వ్యక్తి నిలబడ్డట్టు అక్కడ కార్పెట్ అణిగి వుంది. కానీ ఆ విషయాన్ని బయటకు చెప్పదలచుకో లేదు.

రాబర్టు AHV వయిపు తిరిగాడు. చెయ్యి చాచాడు. "ఆల్ ద బెస్టు" అన్నాడు.

AHV అతడి చేతిని అందుకున్నాడు.

నెమ్మదిగా కరచాలనం చేసి బయటకు వచ్చేశాడు.

అతడి వెనుక సుందరి బయటకు వచ్చింది.

రాబర్టు, సుందరి భుజాన్ని నొక్కి వదిలాడు.

సుందరి అతని వయిపు ఒక కవ్వింపు చూపు విసిరి బయట ఉన్న నడవాలో ప్రవేశించింది.

అలా వెళ్తోన్న యిద్దర్నీ చూసి రాబర్టు చిన్నగా నవ్వుతోన్నాడు.

# 4

సాయంత్రం అయిదుగంటలవుతోంది.

నీరెండ పడి ఆ పచ్చటి ప్రాంతమంతా వింతగా మెరుస్తోంది.

జయకర్ కళ్ళు తెరిచి, బద్ధకంగా వళ్ళు విరుచుకొన్నాడు.

మోచేతులను క్రింద ఆనించి, అరచేతుల్లో మొహం ఉంచుకొని, విచిత్ర భంగిమలో పడుకుని వుంది— మిత్రభాను.

జయకర్ ఆమెను గోముగా చూశాడు.

మిత్రభాను అతడిని కోపంగా చూసింది.

ఆమె చుబుకాన్ని పట్టుకుని పైకి లేపి, "రాణీగారూ కోపంగా ఉన్నట్టున్నారు" అన్నాడు జయకర్.

"నువ్వింత దుర్మార్గుడివి అనుకోలేదు" రుసరుసలాడింది మిత్రభాను.

"ఏం చేశానేమిటి?"

"ఒకటే అల్లరి! ఛీ పాడు!" ఆమె బుగ్గలు కెంపులయ్యాయి.

జయకర్ ఆమెను దగ్గరకు తీసుకొన్నాడు.

'వద్దు వద్దం'టూనే—అతని ఎదపై వాలిపోయింది భాను.

అతడు ఆమె ముంగురులను సవరించాడు.

"సారీ భామా! నన్ను క్షమించు."

"అదేమిటి బావా; అలా అంటావు? నామీద సర్వాధికారాలూ నీవే! దీంట్లో నువ్వు బాధపడాల్సింది యేదీ లేదు. బాధపడితే — ఇంతకాలం యెందుకు వూరుకొన్నానా? అని బాధపడాలి" అంది-అల్లరిగా చూస్తూ.

చిన్నప్పటినుండీ పెద్దలందరూ, వాళ్ళిద్దర్నీ భార్యాభర్తలుగా ఆశీర్వదించారు. వాళ్ళిద్దరికీ యెన్నో ఏకాంతాలు, మరెన్నో అవకాశాలు వచ్చాయి. కానీ వాటిని వారు యేనాడూ అలుసుగా తీసుకుని హద్దు మీరలేదు. చదువులు పూర్తయ్యి, జీవితంలో సెటిలయితేగాని ఒకటి కాకూడదనుకున్నారు. ఇప్పటివరకూ అలానే గడిపారు. కానీ ప్రస్తుతం వారున్న స్థితి వారిద్దర్నీ ఏకంచేసింది. ఆరోజు మధ్యాహ్నం ఒకరికొకరు లొంగిపోయారు. ఒకరు మరొకరికి కావాలనుకొన్నారు. ఇద్దరూ ఒకటయిపోయారు.

"భానూ! చీకటి పడుతోంది బయలుదేరదామా?" అన్నాడు జయకర్.

మిత్రభాను, కిట్‌ను తెరచింది. మధ్యాహ్నం తయారుచేసిన గోధుమ రొట్టెలను బయటకు తీసింది.

ఇద్దరూ రొట్టెలు తిని కోల్డు కాఫీ తాగారు.

పదినిముషాలు భుక్తాయాసం తీర్చుకొని, బాగ్‌లను భుజాలకు తగిలించుకొని నిలబడ్డారు.

చుట్టూ చీకట్లు ముసురుకొన్నాయి.

"బావా! ప్రస్తుతం మనం ఎక్కడ వున్నాం!" అడిగింది మిత్రభాను.

"సంబరాల కోలను దాటి మూడు మైళ్ళు వచ్చుంటాం!" అన్నాడు మధ్యాహ్నం మేప్‌లో చూసిన విషయాలను మననం చేసుకుంటూ.

"అయితే మనం ప్రమాదాన్ని దాటి ముందుకు వచ్చేసినట్లేగా?"

"ఏం?"

"ఈ ప్రాంతంలో సంబరాల కోలనేగా భయంకర

మయినది?"

"అవును. సంబరాల కొలను ప్రాంతం భయంకర మయినదే. కానీ ఇక్కడకు ఉత్తరంగా మైలున్నర అవతల కోయిలా మాత విగ్రహం ఉంది. ఇక్కడున్న ప్రజలలో కోయిలార్లు అతిభయంకరమయిన వాళ్ళు. అడవిజంతువులకన్నా భయంకరమైన ఆ కోయిలార్లు నర బలుల్ని ఇస్తారు. అందుకోసం సంవత్సరం పొడుగునా కోయిలామాత విగ్రహం దగ్గర వంతులవారీగా కాపు కాస్తారు. తమ వాడు కాని వ్యక్తి కనపడగానే పట్టుకొని కోయిలామాతకు బలిస్తారు."

అతడు చెప్పేది వింటోంటే మిత్రభాను గుండె దడ పెరిగింది.

ఆమెలో వస్తోన్న మార్పును గమనించని జయకర్ తన ధోరణిలో తను చెప్పుకుపోతున్నాడు. "ఆ కోయిలార్లు నాగారాధకులు. వారిదగ్గర కొన్ని విచిత్రమయిన వేళ్లుంటాయి. వాటిని ఉపయోగించి నాగులకు కట్టుకడతారు వాళ్ళు. ఆ వేరు వెగటుకు నాగు స్పృహ తప్పుతుంది. మనం కోయిలా దేవత ఉన్న ప్రాంతాన్ని దాటి ముందుకు వెళ్ళినా అక్కడ మార్గంనిండా స్పృహలేని పాములుంటాయి. మనం వాటిమీదనుండి ముందుకు వెళ్ళాలి. ఏవి ఎప్పుడు మేల్కొంటాయో చెప్పటం కష్టం. అంతా మన అదృష్టంమీద ఆధారపడి ఉంటుంది. ఆ గండంనుండి బయటపడి...."

"ప్లీజ్ బావా! ఇంక చెప్పకు భయంగా వుంది."

జయకర్ మాట్లాడలేదు. ఆమె వీపుమీద చిన్నగా నిమిరాడు. ఇద్దరూ చురుగ్గా అడుగులు వేస్తూ ముందుకు వెళ్లారు.

"బావా! ఆ కోయిలా మాత ఇంకా ఎంత దూరం ఉందంటావు?"

"ఇంకో కిలోమీటరుంది."

"మనం అక్కడకు ఎంత సేపటిలో చేరుకుంటాము?"

"అరగంట కూడా పట్టదు."

"అక్కడ కోయిలారులు ఉంటారంటావా?"

"పిచ్చిభానూ! అందుకే చెప్పాను. నువ్వు నాతో రావద్దని. విన్నావా? పెద్ద ఝాన్సీరాణిలా బయలు దేరావు?" అతడి ఉద్దేశ్యం ఆమెని కించపర్చాలని కాదు. తను చెప్పిన విషయాలను మనసులో ఉంచుకొని భయ పడే ఆమె మనసును మరో వయిపుకు త్రిప్పే ప్రయత్నం చెయ్యటానికి అతడు అలా మాట్లాడటం మొదలు పెట్టాడు.

"బావా!" దెబ్బతిన్నట్టు ఉంది ఆమె గొంతు.

"ఏం కోపం వచ్చిందా?" అతడు కోరుకొనేది అదే.

"అబ్బే లేదు. జోలపాడావుగా నిద్ర ముంచుకు వస్తోంది."

"మరి నేనన్న దాంట్లో నిజం లేదా? నువ్వు పిరికి దానివి కాదా? చెప్పు నువ్వు నిజంగా భయపడటం లేదా?" తన ప్లాన్ ను అమలుజరుపుతోన్నాడు.

"అవును భయపడ్డాను. కాదనలేదు. ఇది మానవ సహజం. ఇటువంటి ప్రదేశాలలో యెవరికయినా ఆ మాత్రం భయం ఉంటుంది. అంతమాత్రంచేత నేను పిరికిదాననేనా? అంతెందుకు నీకు మాత్రం భయంగా లేదా?"

ఆమెనుండి అటువంటి ప్రశ్నను వూహించని జయకర్ ఉలిక్కిపడ్డాడు. అవును ఆమె అడిగిన ప్రశ్నలో నిజం లేకపోలేదు. తను భయపడుతోన్నాడు. తన భయం తన

గురించి కాదు. మిత్రభాను గురించి. ఈ అడవిలో ఆమెకు ఏమయినా జరిగితే తనమీద ఎంతో నమ్మకం ఉంచి కూతుర్ని తనతో పంపిన మామయ్యకు తను మొహం చూపించగలడా?

ఇదే విషయాన్ని అతను మిత్రభానుతో అన్నాడు.

"ఏం పర్వాలేదు బావా! ప్రక్కన నువ్వుండగా నాకేం జరగదు. నీమీదా, నీ సమర్థతమీదా నాకా నమ్మకం వుంది" అంది భాను.

జయకర్ ఛాతి పొంగింది.

ప్రేమించిన అమ్మాయి తనను మెచ్చుకుంటోంటే యెవరికి మాత్రం సంతోషంగా ఉండదు.

జయకర్ ఆమెను దగ్గరకు తీసుకున్నాడు.

చాలాకాలం తర్వాత కలసిన స్నేహితులు.... షికారుకు బయలుదేరినట్టు—ఇద్దరూ చెట్టాపట్టాలు వేసుకుని అడుగులు వేయటం ఆరంభించారు.

చుట్టూ కీచురాళ్ళ చేసే రొద పెద్దదయింది.

దూరంగా యెక్కడో అడవి మృగాల చడి వున్నట్లుండి తెలుస్తోంది.

నడుస్తోన్న వాడల్లా జయకర్ ఒక్కసారి ఆగాడు.

అతడి సిక్స్త్‌సెన్సు అతడిని హెచ్చరించింది.

మిత్రభాను చెయ్యి పట్టుకుని గబగబా ప్రక్కకు నడిచాడు. అక్కడ ఒక పెద్ద బండరాయి వుంది. "భానూ! కదలకుండా కూర్చో" అన్నాడు జయకర్— ఆ రాయి వెనక్కి వచ్చాక.

మిత్రభాను అతడికి అతుక్కుపోతూ రాయిప్రక్కన కూర్చుంది.

జయకర్ అలా ఎందుకు చెయ్యమన్నాడో ఆమెకు

ఆరంభంకాలేదు. కానీ ఆమె అతడిని "ఎందుకు?" అని అడగలేదు.

అలా వారు రాయిప్రక్కకు తప్పుకోవటంవలన వారు పెద్ద ప్రమాదంనుండి తప్పించుకొన్నారు.

వారలా రాయిచాటుకు వెళ్ళారో లేదో—అక్కడ రెండు కాగడాలు ప్రత్యక్షమయ్యాయి.

కాగడాలను పట్టుకొన్న వ్యక్తులు దాదాపుగా దిగంబరంగా వున్నారు. వారిచేతిలోని గొడ్డళ్ళు కాగడా వెలుగులో వింతగా మెరిశాయి.

"ఎవరూ లేరే?" అన్నాడొకడు.

"మెకమేదో అయియుంటుంది" రెండోవాడు జవాబు చెప్పాడు.

మొదటివాడి మొహంలో కాంతి తప్పటం కాగడా వెలుగులో స్పష్టంగా కనిపిస్తోంది. "పోదాం రా!" అన్నాడు.

"పోనీ ఒకసారి చుట్టూ చూద్దామా!"

మిత్రభానుకు ఒక్కసారి గుండె ఆగిపోయినట్లయింది. భయంగా జయకర్ చేతిని నొక్కింది. ఆమె చేతికి లోహపు వస్తువు ఒకటి తగిలింది. అదేమిటో గ్రహించటానికి ఆమెకు యెంతోసేపు పట్టలేదు. పిస్టల్. అయితే జయకర్ దాడిని యెదుర్కోవటానికి తయారుగా వున్నాడన్నమాట. అంతే. ఆమెకు కూడా ఒక రకమయిన ఉత్సాహం వచ్చింది. కూర్చునే కొంగును నడుముకు బిగించింది.

"వద్దు పోదాం!" మొదటివాడు అభ్యర్థించాడు.

"సరే!"

ఇద్దరూ వెనక్కు తిరిగారు. బిగ్గరగా మాట్లాడు

ఉంటూ వెళ్ళిపోయారు. వాళ్ళిద్దరూ అప్పుడే కాపలాకు వచ్చారనీ, మొదటివాడి వంట్లో బాగోలేదనీ, రెండో వాడికి కూడా ఆ కోలెండుతో చిరాకుగా వుందనీ, అందుకే కాపలా ఆపి మంచె ఎక్కి నిద్రపోదామనీ, కోయిలామాతను తప్పు కాయమని వేడుకొందామనీ—ఆ మాటల సారం.

జయకర్ హాయిగా ఊపిరి పీల్చాడు.

ఒక ప్రమాదం తప్పిపోయింది. ఎండు చిదుకలూ వగైరా కాళ్ళక్రింద పడతాయన్న భయంకొద్దీ ఇద్దరూ చెప్పులు లేకుండా నడుస్తూన్నారు. ఎప్పుడయితే కోయిలార్లు కాపుకాయటంలేదని తెలిసిందో జయకర్ కిట్ ఓపెన్ చేసి రెండు జతల రబ్బర్ షూలను తీశాడు. అవి మోకాళ్ళవరకూ వస్తాయి. తప్పిజారి యే సరీసృపమయినా కోరల్ని దించటానికి ప్రయత్నిస్తే ఆ విషం బయటే జారిపోతుంది. ఇద్దరూ షూలు ధరించారు. మళ్ళీ ప్రయాణానికి ఉద్యుక్తమయ్యారు.

“బావా!” మిత్రభాను గొంతులో చాలా రిలీఫ్ వుంది.

“వూఁ.”

“నువ్వు ప్రమాదాన్ని ఎలా పసిగట్టావు?”

“వాళ్ళు మన దగ్గరకు వచ్చినప్పుడు. నీకు ఏ రకమయిన వాసనా రాలేదా?” అడిగాడు జయకర్.

మిత్రభాను ఒక్క నిముషం ఆలోచించింది. “అవును ఏదో ఎండిన చేపను కాల్చిన వాసన వచ్చింది” అంది.

“అవును ఇక్కడి వాళ్ళు ఒకరకమయిన జంతు తైలాన్ని దీపపు చమురుగా వాడతారు. నాకు దూరంగా నుండే ఆ వాసన తెలిసింది. మా గురువుగారు దీనిగురించే

ప్రత్యేకంగా నాకు చెప్పారు. చిన్న శాంపిల్‌ను వెలిగించి కూడా చూపించారు. అందుకే పనిగట్టుకొని తెచ్చాను" అన్నాడు.

మిత్రభాను ఆరాధనగా అతడి చేతిని తడిమింది.

"మరి పిస్టల్ వాడదామనా, దాన్ని బయటకు తీశావు?"

"అవును. తప్పనిసరి పరిస్థితులలో దాని అవసరం రావచ్చు. దానికి సైలెన్సరు అమర్చివుంది కాబట్టి చప్పుడు బయటకు రాదు. కానీ చిన్న ప్రమాదం ఒకటి వుంది."

"ఏమిటది? శవం అయితే పారేయ్యొచ్చుగా?"

"ఆ వ్యక్తి ఇంటికి తిరిగిరాకపోతే ఇక్కడి వాళ్ళు దండోరా వేస్తారు. అప్పుడు చుట్టుప్రక్కల గూడాలన్నీ కలసి ఒకటయిపోతాయి. శవం కూడా కనిపించకపోతే వాళ్ళు అనుమానపడతారు. అనవసరంగా మనం వాళ్ళని ఎలర్టు చేసినట్లవుతుంది. వాళ్ళకు అనుమానం రానంత సేపూ మనం ఈ అడవిలో ఏదోరకంగా ముందుకు వెళ్ళొచ్చు. అనుమానం వస్తే ఒక్క అడుగు కూడా ముందుకు వెయ్యలేం. అందుకే తప్పనిసరి పరిస్థితులలో తప్ప మనం ఆయుధాన్ని వాడకూడదు. ఒకవేళ వాడినా శవాన్ని పాతిపెట్టకూడదు. మరణం యేదో జంతువువలన సంభవించినట్లు ఆధారాలు సృష్టించాలి. అందుకు కావలసిన సరంజామా కూడా నా దగ్గర వుంది" అన్నాడు జయకర్.

మిత్రభాను చేతివాచీ వంక చూసుకొంది. రేడియమ్ డయల్ ఎనిమిది గంటలను చూపిస్తోంది.

"భానూ!" అన్నాడు జయకర్.

ఇందాకటి సంఘటన జరిగి అరగంట దాటింది. ఇప్పుడు ఇద్దరూ కదులుటపడ్డారు. కాళ్ళకు రబ్బర్ సోల్స్ ఉన్నాయి కాబట్టి పాముల భయంలేదు. ఇందాక రెండు మూడుసార్లు బలసుయిన పాములు కాళ్ళక్రింద పడినట్లు గ్రహించాడు జయకర్. కానీ ఆ విషయాన్ని మిత్ర భానుకు చెప్పలేదు.

"బావా! ఆ పాములన్నావు. ఆప్రాంతాన్ని దాటే కామా?" అడిగింది భాను.

"ఆఁ."

"అయితే ఇక్కడ ఒక పావుగంట కూర్చుని ముందుకు వెళదాం."

జయకర్ గతుక్కుమన్నాడు. తను మిత్రభానుకు అబద్ధం చెప్పాడు. ఇప్పుడు తాము సరిగ్గా ఆ పాములున్న ప్రాంతం మధ్యలో ఉన్నారు. అది దాటి వెళ్ళాలంటే ఇంకా అరగంట పైచిలుకు పడుతుంది. ఇంక విషయాన్ని దాచి ఆమెను మధ్యపెట్టటం ఇష్టంలేక అసలు విషయాన్ని చెప్పేశాడు.

అత డాశించినట్లు మిత్రభాను భయపడలేదు. "అవును బావా! నేను గ్రహించాను. నేను నిన్ను ఆ ప్రశ్న అడుగుతోన్నప్పుడు నా కాలిక్రింద గుండ్రటి కర్రలాంటి ఆకారం పడింది. ఉన్నట్టుండి అది కంగింది. నా రబ్బర్ సోల్ మీద టప్ మని కొట్టింది. దానినిబట్టి అది పామని అర్థమయింది. దాంతోపాటే మరొకటి అర్థమయింది" అంది మిత్రభాను.

"ఏమిటది?"

"అవి కరచినా మనకు యే రకమయిన ఇబ్బందీ లేదని."

"గుడ్!" అన్నాడు జయకర్.

అలా కబుర్లు చెప్పుకొంటూ ముందుకు నడుస్తున్నారు.

అంతలో ఉన్నట్లుండి—సవతి తల్లి గిల్లినట్లు కెవ్వు కెవ్వు మని ఏడిచింది—

"బావా! మనం గూడా దానికి వచ్చేశామా?" అడిగింది మిత్రభాను.

"లేదు."

"మరి ఏమిటా మేకపు?" అంతటి కీకారణ్యంలో ఒక పసిగుడ్డు అలా గుక్క పెట్టడాన్ని ఆ స్త్రీ హృదయం తట్టుకోలేక పోతోంది.

"అది కొండచిలువ చేసే ట్రిక్. ఏదో చిన్న పిల్ల మేకుపు అనుకుని యెవరయినా దాని దగ్గరకు వెళితే అది వాళ్ళమీద తన ప్రభావాన్ని చూపిస్తుంది. ఇప్పటి వరకు దాని గురించి నేను వినటమేగాని ప్రత్యక్షంగా చూడలేదు."

"అది కాదు బావా! అది నిజంగా నే పసిబిడ్డ ఏడుపే నేమో!"

"కాదన్నానుగా పద!" అంటూ ముందుకు నడిచాడు జయకర్.

అదే అతడు చేసిన పొరపాటు.

రెండు నిముషాలు అక్కడ ఆగి ఆ విషయాన్ని పరిశీలిస్తే తన గమ్యం మరోలా ఉండేది.

చేసేదిలేక మిత్రభాను అతడిని అనుసరించింది.

వాళ్ళు కొంతదూరం వెళ్ళేసరికి వెనకనుండి పసిగుడ్డు రోదన యెక్కువయింది. అది రాను రాను పెద్దవాళ్ళ యేడుపు లోకి దిగిపోయింది.

కానీ స్వరంలో మార్పు వచ్చేటప్పటికి వారిద్దరూ గుర్తించలేనంత దూరం వెళ్ళిపోయారు.

## 5

చెవర్లెట్ కారొకటి వచ్చి రైల్వేస్టేషను ముందు ఆగింది.

వెనుక సీటులోంచి ఒక ఆటవికుడు క్రిందకు దిగి డ్రైవరుకు సలాం చేశాడు. కారు వెనక్కు వెళ్ళి పోయింది.

ఆటవికుడు కౌంటర్లో నిలబడి కిరండల్ కు టిక్కెట్ కొన్నాడు. అతడు టికెట్ తీసుకుని ప్లాట్ ఫాంమీదకు వెళ్లాడో, లేదో— స్టేషన్ ముందు AHV 423 మారుతీకారు ఆగింది.

"నేను దీన్ని పార్కు చేసి వస్తాను మీ రిద్దరూ టిక్కెట్లు తియ్యండి" అన్నాడు శేఖర్.

సత్తిబాబు తలవూపి కిందకు దిగాడు. సుందరి అతడిని అనుసరించింది. ఇద్దరూ కౌంటర్ ముందుకు వెళ్ళి కిరండల్ కు టిక్కెట్లు తీసుకొన్నారు.

శేఖర్ కారును పార్కు చేసి, దానిమీద కవరుకప్పి స్టేషన్లోకి వచ్చాడు.

"మరో పదినిముషాలలో ట్రయిన్ బయలుదేరుతుంది" చెప్పాడు సత్తిబాబు.

శేఖర్ మవునంగా నిలబడిపోయాడు.

సుందరి బుక్ షాపు దగ్గరకు వెళ్ళి కొన్ని పుస్తకాలను కొనుక్కొని వచ్చింది.

ఈలోగా కిరండల్ ఎక్స్ప్రెస్ ప్లాట్ ఫాంమీదకు వచ్చింది.

ముందుగా ఆటవికుడు కంపార్టుమెంటులో దూరాడు.

శేఖర్ ప్రియం మరో కంపార్టుమెంటు ఎక్కింది.

నల్గురూ లోపలకు వెళ్లాక అప్పటివరకూ వారిని అనుసరిస్తూ వచ్చిన రాబర్టు బ్రేక్ వాన్‌లో దూరాడు.

అతడు లోపలకు వెళ్ళగానే, అప్పటివరకూ రైల్వే టి.టి.ఇ.తో మాట్లాడుతోన్న మరో వ్యక్తి టి.టి.ఇ.తో పాటుగా ట్రైన్ ఎక్కాడు.

మరో పదినిముషాలలో ట్రయిన్ కూలేని కంపార్టుమెంటును కదిలించి, మంచి, చెడుల మిశ్రమాన్ని మూట కట్టుకుని ముందుకు సాగటం ఆరంభించింది.

కంపార్టుమెంటులో కిటికీ ప్రక్కగా కూర్చుంది సుందరి. ఆమె ప్రక్కనే కూర్చున్నాడు శేఖర్.

వాళ్ళని డిస్టర్బ్ చెయ్యటం ఇష్టంలేని సత్తిబాబు, "నేను అటువయిపు కూర్చుంటాను" అని కంపార్టుమెంటు చివరకు వెళ్ళి కూర్చొని, తాపీగా సిగిరెట్ వెలిగించాడు.

కంపార్టుమెంటంతా దాదాపు ఖాళీగా వుంది. పైన వెలుగుతోన్న బల్బులు తమ ఉనికిని చాటుతున్నాయే తప్ప, ఏమాత్రం కాంతిని వెదజల్లలేకపోతోన్నాయి.

కంపార్టుమెంటులో ఉన్నవాళ్ళంతా అటవికులూ, కొండవాళ్ళు. ఉన్న ఆ నల్గురూ నిద్రలోకి జారుకుని ఉన్నారు.

సత్తిబాబు అక్కడలేకపోవటంతో శేఖర్ నెమ్మదిగా సుందరి వళ్ళో తల పెట్టుకొన్నాడు. అతడి చేతులు తమ కంలో ఆమె అందాలను తడుముతోన్నాయి.

"ఎవరయినా చూస్తారు."

"ఎవరూ లేరులే."

ఇక సుందరి అభ్యంతరం చెప్పలేదు. శేఖర్ ఆమెను పూర్తిగా ఆక్రమించుకొన్నాడు.

వీళ్ళని ఆ పరిస్థితిలో రెండుమూడుసార్లు అక్కడికి వచ్చిన సత్తిబాబు చూశాడు. మిత్రుడి మనసు మళ్ళినందుకు తృప్తిగా ఊపిరి పీల్చుకుని వెనక్కి వచ్చేశాడు.

ట్రయిన్ వేగం అందుకొంది.

* * *

వెనక కంపార్టుమెంటులో కూర్చొని ఉన్న ఆటవికుడు చుట్టూ చూశాడు. కంపార్టుమెంటంతా నిద్రలోకి జారుకుని వుంది. సంచిలోంచి నెమ్మదిగా స్టేట్ ఎక్స్‌ప్రెస్ సిగరెట్ తీసి వెలిగించాడు. గుండెనిండా తృప్తిగా పొగ పీల్చి వదిలాడు.

స్టేషన్‌కు వచ్చిన దగ్గరనుండి అతడి నోరు పీకుతోంది. ఖరీదైన సిగరెట్ కాలిస్తే తనను అందరూ అనుమానంగా చూస్తారన్న భయంతో ఆ కోరికను అదుపులో ఉంచుకున్నాడు. అవకాశం రాగానే సిగరెట్ వెలిగించాడు.

* * *

"సత్తిబాబును పిలుద్దాం లేకపోతే బాగోదు" అంది సుందరి.

"సరే కానీ!" అన్నాడు శేఖర్.

సుందరి రెండునిముషాలలో సత్తిబాబును పిలుచుకు వచ్చింది.

సత్తిబాబు, శేఖర్‌ను చూసి చిన్నగా నవ్వాడు.

శేఖర్ సుందర్ని చూపించి చిన్నగా కళ్ళెగరేశాడు.

సత్తిబాబు అతడి సైగను అర్థంచేసుకున్నాడు. "వద్దు గురూ! ఈ నాలుగు రోజులూ సుందరి నీ సొంతం" అన్నాడు.

శేఖర్ పొంగిపోయాడు.

సుందరి మాత్రం ఇవేవీ తనకు పట్టనట్లు కిటికీలోంచి

బయటకు చూస్తూ ఉండిపోయింది.

కెవ్విన్ కనపడ్డ సీట్లన్నింటిలోనూ అడుగుతూ ముందుకు పోతోంది.

సత్తిబాబు బాగ్ లోంచి రాయల్ రిజర్వ్ తీసి మూడు డ్రింకులు తయారు చేశాడు.

సుందరి వద్దంటూనే గ్లాసందుకుంటోంది.

ట్రయిని కొండల్ని దొలచి చేసిన పాడవాటి టన్నెల్సులోంచి పోతోంది.

అలాంటి సమయాన్ని శేఖర్ వృధా చేసుకోవటం లేదు.

అర్ధరాత్రి పదకొండు గంటలకు ట్రయిన్ కిరండల్ చేరుకుంది. మధ్యలో ట్రాక్ బాగోక రెండు మూడు సార్లది హాల్టు అయిపోయింది.

ట్రయిన్ ఆగగానే సత్తిబాబు సామాను తీసుకొని క్రిందకు దిగి గబగబా బయటకు నడిచాడు. శేఖరు అతడిని అనుసరించాడు. వాళ్ళు బయటకు వెళ్ళిన రెండు నిముషాలకు సుందరి క్రిందకు దిగింది. గబగబ బ్రేక్ వాన్ దగ్గరకు వెళ్ళింది. "రాబర్టు" అంది.

"ప్రొసీడ్ బేబీ!" అన్నాడు రాబర్టు బయటకు చూడకుండానే.

సుందరి గబగబా బయటకు వెళ్ళిపోయింది.

ఆమె వెళ్ళేసరికి సత్తిబాబు, ఒక మహేంద్ర జీప్‌ను ఆమె ముందుకు తీసుకుని వచ్చాడు. సుందరి జీపెక్కింది. జీప్ ముందుకు దూకింది.

అటువంటి జీపులే మరో మూడు అక్కడ ఉండటం వారెవరూ గమనించలేదు.

పదేసి నిముషాల గడువులో ఆ మూడు జీపులూ

బయలుదేరాయి.

అన్ని జీపులలోనూ పవర్ ఫుల్ మైక్రోఫోన్లు ఉన్నాయని అందులో ఉన్న ఒకే వ్యక్తికి తెలుసు. కానీ ఆ వ్యక్తి యెవరో మిగిలిన వాళ్ళకు తెలియదు.

# 6

వాశిష్ట శాస్త్రి ఉలిక్కిపడి లేచాడు.

అతడికి అంతా అయోమయంగా ఉంది. అలా ఎందుకు జరిగిందో అతడికి అర్థం కావటంలేదు.

అతడికి సరిగ్గా రెండు నెలల క్రితం జరిగిన సంఘటను గుర్తొచ్చింది.

వాశిష్ట శాస్త్రి బుష్ మార్గ్ వచ్చి అప్పటికి నెల రోజులు దాటింది.

అతడు దాదాపుగా అయిదు సంవత్సరాలుగా ఆ ఆటవికుల జీవన సరళిని అర్థం చేసుకుని, ఆకళింపు చేసుకున్నాడు. వారి అలవాట్లనూ, భాషను పూర్తిగా ఆకళింపు చేసుకున్నాడు.

ఆ చుట్టుప్రక్కల ఆరు గూడాలు ఉన్నాయి.

ఒక గూడెం పెద్దను ఆశ్రయించాడు శాస్త్రి.

అతడు ముందు కాదన్నాడు. చాలా ప్రయత్నాలు చేశాక ఒప్పుకున్నాడు. అక్కడి వారందరికీ శాస్త్రిని తనవాడిగా పరిచయం చేశాడు. అలా అక్కడ స్థానం సంపాదించుకున్నాడు. కానీ విచిత్రం. దానివలన అతడికి యే రకమయిన లాభం లేకపోయింది. కొయిలార్లకూ మిగిలిన వాళ్ళకూ పెద్ద సంబంధాలు లేవు. తను ఏం ఆశించి వచ్చాడో అవన్నీ కొయిలార్ల దగ్గర ఉన్నాయి. కొయిలార్లు మిగిలిన వాళ్ళను చాలా దూరంగా ఉంచుతారు. మిగిలినవాళ్ళు కూడా కొయిలార్ల జోలికి పోరు.

వాళ్ళంటే భయపడతారు.

దాదాపు పదిహేను రోజులు ఆ వేషంలో గడిపాడు శాస్త్రి. అతడు ఆ పదిహేను రోజుల్లోనూ మరో విషయాన్ని గ్రహించాడు. అక్కడ ఒక వ్యక్తిని శాస్త్రి అనుమానించాడు. అతడి నడక అనుమానాస్పదంగావుంది. ఒకసారి అతడు స్టేట్ ఎక్స్‌ప్రెస్ సిగరెట్ కాలుస్తోంటే చూశాడు. బీడీలుతప్ప అక్కడి ప్రజలు సిగిరెట్లు కాల్చరు. పైగా అతడు తనను కనిపెడుతోన్నట్లుగా శాస్త్రి గమనించాడు.

ఆ రోజు....

దంతేశ్వరీదేవి సంబరం....

ఆరు గూడాల ప్రజలూ మంచి హుషారుగా ఉన్నారు.

వాశిష్ఠశాస్త్రి కూడా వాళ్ళతో కలిసిపోయాడు. సాయంత్రంవరకు సంబరం జరిగింది. ఎవరి గూడానికి వాళ్ళు తిరిగి వచ్చేశారు.

ఆ చుట్టుపక్కల ఎరుకవంప మంచి పేరున్న మనిషి. ఎవరూ అతడి మాటను కాదనరు. ఇంటికి తిరిగి వచ్చిన ఎరుకవంపను ఒక గోధుమ త్రాచు కాటేసింది. వెంటనే కోయిలార్లకు కబురెళ్ళింది.

ఒక కోయిలారు అక్కడకు వచ్చాడు.

అటువంటి అవకాశం కోసమే చూస్తోన్నాడు వాశిష్ఠ శాస్త్రి.

కోయిలారు మంత్రాలు మొదలుపెట్టాడు.

వాశిష్ఠశాస్త్రి కూడా అక్కడి వాళ్ళతో కలిసిపోయాడు. ఉన్న పదిరోజులలోనూ శాస్త్రి వాళ్ళలో ఒకడయిపోయాడు. అందుకే అందరూ శాస్త్రికి ముందుకు

దారిచ్చారు.

ఎరుకవంప దగ్గరకు వెళ్ళి కూర్చున్నాడు వాళ్ళ శాస్త్రి కోయిలారుకు భక్తి ప్రపత్తులతో ప్రణమిల్లాడు. కోయిలారు అతడి చేతికి మూలిక ఇచ్చాడు. దాన్ని నీళ్ళల్లో నానబెట్టమన్నాడు.

ఎరుకవంప మొహం నీలం రంగుకు తిరుగుతోంది. నోటిలోంచి తెల్లటి నురుగు రాసాగింది. ఎగవూపిరి పడింది.

అటువంటి స్థితిలో ఉన్న మనిషి బ్రతకటం కష్టమని శాస్త్రికి తెలుసు. అయినా జరిగే తతంగాన్ని చూస్తున్నాడు.

కోయిలారు కాగడా తెమ్మన్నాడు. సంచిలోంచి ఒక చాకును తీశాడు. కాగడా మంటమీద దాన్ని వేడి చేశాడు.

ఎరుకవంప కాటువయిపు చూశాడు.

పాముకాటు స్పష్టంగా కనిపిస్తోంది.

అక్కడ కాలిన చాకుతో గాటు పెట్టాడు.

రక్తం నీలం రంగులో బయటపడింది. ఆ గాటులో నున్నటి వేరు ముక్కను చొనిపాడు. తర్వాత అక్కడ చిన్న బేండేజి వంటిది కట్టాడు. తర్వాత మనిషిని జాగ్రత్తగా కూర్చోబెట్టమన్నాడు.

మరో వేరుముక్కనుతీసి అతని ముక్కు దగ్గర వుంచి చిన్నగా మంత్రాలు చదివాడు.

విచిత్రం—

ఎరుకవంప నోటంట నురుగురావటం మానేసింది. మొహం రంగు మామూలుకు తిరిగింది.

అలా రెండు మూడుసార్లు చేశాడు కోయిలారు.

తరువాత ఎరుకవంపకు వేరు నానబెట్టిన నీరు

పట్టించాడు.

ఎరుకతంప భాగంగా కళ్ళు తెరిచాడు.

వాశిష్టశాస్త్రి యేదో అద్భుతాన్ని చూసినట్లు చూశాడు.

ఎవరకూ సాధ్యంకానిది — మామూలు కోయిలాడు చేస్తోంటే అంతటి మేధావీ గుడ్లప్పగించి చూస్తూ ఉండిపోయాడు.

కోయిలాడు మంత్రాలు చదవటం ఆపాడు. ఎరుకతంప కాలికి కట్టిన చేంతాడిని తీసేశాడు. లోపలనుండి వేరును బయటకు తీశాడు.

అతడు చేసే తతంగాన్ని జాగ్రత్తగా పరిశీలించాడు వాశిష్టశాస్త్రి.

ఎవరూ చూడకుండా ఆ మూలికలను జాగ్రత్త పెట్టాడు.

కానీ అతడు చేసేదానిని మరో వ్యక్తి గమనిస్తోన్నాడని అతడికి తెలియదు.

కోయిలాడు అక్కడి వారికి జాగ్రత్తలను చెప్పి అక్కడనుండి బయలుదేరాడు.

అతడు వెళ్ళిన పదినిముషాలకు శాస్త్రి బయలుదేరాడు.

అతడికి ఏనుగెక్కినంత సంబరంగా వుంది. తన పని ఇంత తొందరగా సానుకూలం అవుతుందని అనుకోలేదు.

వాశిష్టశాస్త్రికి పదిగజాల దూరంలో అతడిని ఒక వ్యక్తి అనుసరిస్తోన్నాడు.

పదినిముషాలు పోయాక వాశిష్టశాస్త్రి ఆ విషయాన్ని గమనించాడు.

"ఎందుకు? ఎవరు తనను అనుసరిస్తోన్నారు? ఆ నిగ

రటే వ్యక్తి కాదు గదా!" ఆ ఆలోచన రాగానే శాస్త్రిలో యెందుకో సన్నగా వణుకు బయలుదేరింది.

అరగంట తరువాత శాస్త్రి తలమీద బలమయిన దెబ్బ పడింది..

స్పృహతప్పి పడిపోయాడు. అప్రయత్నంగా అతని జేబులోంచి ఒక విజిటింగ్ కార్డు క్రింద పడిపోయింది.

మెలుకువ వచ్చి చూసేటప్పటికి తను ఒక చిన్న మందిరంలో వున్నాడు.

అది దంతేశ్వరీదేవి మందిరం.

సంబరాల కోలను దగ్గర కాకుండా, కోయిలామాతకు దగ్గరలో దంతేశ్వరీదేవి గుడి మరొకటి వుంది. ప్రస్తుతం తను ఆ మందిరంలో ఉన్నాడు. మందిరం తలుపు బయట నుండి గడియపెట్టారు.

శాస్త్రి మందిరాన్ని పరిశీలనగా చూశాడు.

వెదురు బొంగుల మంచం, కుర్చీ, టీపాయి, నీళ్ళ కుండ.

టీపాయిని గోడ దగ్గరకు లాగి, పైనున్న కన్నం లోంచి బయటకు చూశాడు శాస్త్రి. బయట ఎవరూ లేరు.

ఆ కన్నం తనకు ఎంతో ఉపయోగపడుతుంది. ఎవరయినా అటువయిపు వెళుతోంటే పిలవవచ్చు. ఆ ఆలోచన రాగానే చాలా రిలాక్సింగ్ గా ఫీలయ్యాడు శాస్త్రి.

కానీ ఆ రిలీఫ్ యెంతోసేపు నిలబడలేదు.

యధాలాపంగా తనవయిపు చూసుకొన్న శాస్త్రి ఉలిక్కిపడ్డాడు. తను ఆటవిక వేషంలో లేడు. మామూలు పాంటూ షర్టులలో వున్నాడు.

ఈ పరిస్థితులలో గూరెం వాళ్లెవరయినా చూసే తన పని సరి.

వాశిష్ట శాస్త్రికి నిస్పృహా ఆవరించింది.

ఈలోగా బయట తలుపు తెరచుకుంది.

తను అనుమానించే సిగిరెట్ ఆటవికుడు లోపలకూ వచ్చాడు. "గుడ్ మార్నింగ్ ఫ్రెండ్!" అన్నాడు.

శాస్త్రి ఆశ్చర్యపోలేదు. కానీ ఆ గొంతు ఎక్కడో విన్నట్లుగా అనిపించి ఒక్క నిముషం కళ్ళుమూసుకుని ఆలోచించాడు.

"ఆ మూలికలు ఎక్కడ?" అడిగాడా వ్యక్తి గొంతు మార్చటానికి ప్రయత్నం చేస్తోన్నాడు.

"ఏ మూలికలు?"

"అవే రాయిలారు దగ్గరనుండి తస్కరించినవి."

"సారీ నేను యే మూలికలూ తస్కరించలేదు."

"బుకాయించకు ప్రొఫెసర్. ఆ మూలికలను నాకు అందియ్యి. వాటిని యెలా వాడాలో చెప్పు. నీకు కావలసిన డబ్బు ఇస్తాను."

ఎప్పుడయితే తనను యెవరో అనుసరిస్తూన్నారని గమనించాడో, వాశిష్ట శాస్త్రి ఆ మూలికలను వస్తూన్న త్రోవలోనే ఒకచోట భద్రంగా ఉంచాడు.

"సారీ! నాకీ విషయం గురించి ఏమీ తెలియదు."

దాదాపు నెలరోజులు ఆ వ్యక్తి శాస్త్రిని అడుగుతోనే ఉన్నాడు. శాస్త్రి తనకు తెలియదని చెబుతోనే ఉన్నాడు. వున్నట్టుండి పదిరోజుల క్రితం ఆ వ్యక్తి మాయమయ్యాడు. అయినా తనకు ప్రతిరోజూ రెండు పూటలూ ఆహారం అందుతోనే వుంది.

మొట్టమొదటిసారిగా శాస్త్రి కళ్ళలో నీళ్ళు తిరి

గాయి. అనుకొన్నది సాధించకుండా తన జీవితం అంత మయిపోతుందా? నో! అలా జరగటానికి వీలులేదు—

మూడు నెలల తరువాత తను జయకర్‌ను రమ్మన్నాడు. జయకర్ వచ్చినట్టయితే తన కోరిక నెరవేరి తీరుతుంది. అప్పటివరకూ ఓపిక పట్టక తప్పదు.

అలా ఆలోచిస్తూండగానే చీకటిపడిపోయింది.

రోజులో చాలా భాగం శాస్త్రి గోడ దగ్గరే ఉంటూ కన్నంలోంచి చూస్తూ గడుపుతోన్నాడు.

రాత్రి ఎనిమిది గంటలు దాటి ఇరవై నిముషాలయింది.

మందిరం బయట ఎవరో ఇద్దరు వెళుతోన్నట్లు అంత చీకటిలో కనిపెట్టగలిగాడు శాస్త్రి.

రెండు నెలలుగా చేస్తూన్న సాధనకు ఫలితం అది.

ఒక ఆడా మగా చెట్టాపట్టాలు వేసుకొని ముందుకు వెళుతోన్నారు. వారు ఆటవికులు కారు. కావటానికి వీలులేదు. ఆటవికులయితే చేతిలో కాగడా వుండితీరాలి. మరెవరు? బహుశః నాగరికులై వుంటారు. ఆ ఆలోచన రాగానే అతడి మెదడులో చిన్న మెరుపు మెరిసింది.

జయకర్ గానీ రాలేదు కదా?

వచ్చింది జయకరే అయితే ఆ అమ్మాయి ఎవరు?

మిత్రభాను అయివుండొచ్చు.

వాశిష్టశాస్త్రి నరాలు వుత్సాహాన్నీ, శక్తినీ నింపుకున్నాయి.

పేరుపెట్టి పిలుద్దామనుకున్నాడు శాస్త్రి.

కానీ వెంటనే ఆ ప్రయత్నాన్ని విరమించుకున్నాడు. అది తనకూ వాళ్ళకూ కూడా ప్రమాదమే. ఆ చుట్టుప్రక్కల కోయిలాళ్లు వుంటారు. తమ వునికి తెలియగానే ముగ్గుర్నీ కోయిలామాతకు బలిచ్చితీరతారు. పైగా వచ్చింది

జయకర్ అని పూర్తిగా నమ్మకంలేదు.

ఏం చెయ్యాలి?

ఏంచేస్తే జయకర్ తన వునికిని గమనిస్తాడు?

రెండుక్షణాలు వాశిష్టశాస్త్రి కళ్ళు మూసుకున్నాడు. ఆ సమయం చాలు అతిడి కునిసిత మేధస్సు చురుగ్గా పని చెయ్యటానికి.

అవును గతంలో ఒకసారి జయకర్ ఆస్ట్రేలియన్ పైథాన్ గురించి అడిగాడు. అది విక్టిమ్‌ను ట్రాప్ చెయ్యటానికి పసిపిల్లలా ఏడుస్తుంది. జయికర్‌కు తను దాని గురించి చెప్పాడు. ఈ ప్రాంతంలో అటువంటి వాయిస్‌లు రావని జయకర్‌కు తెలుసు. పైగా తనకు వెంట్రిలాక్విజమ్‌తో పరిచయం వున్నట్లు కూడా జయకర్‌కు తెలుసు.

వెంటనే వాశిష్టశాస్త్రి చిన్నపిల్లలా ఏడవటం మొదలు పెట్టాడు.

బయట నడుస్తూన్న జంట ఒక్కసారి ఆగింది.

శాస్త్రి తన ప్రయత్నం ఫలిస్తూందనుకున్నాడు. ఏడుపు స్థాయి పెంచాడు.

ఒకనిముషం తిరువాత బయట వున్న జంట ముందుకు సాగిపోయింది.

అంతే శాస్త్రికి ఏడుపు ముంచుకు వచ్చేసింది.

పసిపిల్ల ఏడుపల్లా నిజమయిన ఏడుపుగా మారిపోయింది.

అరణ్యరోదనం అంటే అదే కాబోలు.

## 7

ఉదయం పదిగంటలయింది.

అరణ్యం అంతా ప్రశాంతంగా వుంది.

సత్తిబాబు వాహనాన్ని ఆపేశాడు. శేఖర్ వయిపు చూసి "ఇంక బండి ముందుకు వెళ్ళదు" అన్నాడు.

శేఖర్ అతడిని ఆశ్చర్యంగా చూశాడు. దాదాపు కోసున్నర ఎడతెరిపి లేకుండా వాహనాన్ని నడిపాడు సత్తిబాబు.

"ఒకేయ్ సత్తిబాబూ!" అన్నాడు శేఖర్.

"ఏం గురూ?"

"నీకు ఈ ప్రాంతం తెలుసా?"

"తెలీదు, కాని ఎప్పుడయితే నువ్వు ఈ ప్రయాణం గురించి చెప్పావో అప్పుడు నేను నాకు తెలుసున్న వ్యక్తి దగ్గరనుండి ఈ ప్రాంతం మేప్‌ను ఇతర సమాచారాన్ని సంపాదించాను" అంటూ జేబులోంచి చిన్న పాకెట్ డైరీలాంటిది బయటకు తీశాడు.

శేఖర్ అతడిని మెచ్చుకోలుగా చూశాడు.

సత్తిబాబు జీపు బాయినెట్ మీద మేప్‌ను పరిచాడు. పదినిముషాలు వాళ్ళు ప్రయాణం చెయ్యాల్సిన మార్గం గురించి చర్చించుకున్నారు.

ఆలోగా సుందరి జీప్ దిగింది. "ఒళ్ళంతా చిరాగ్గా వుంది స్నానం చెయ్యాలి" అంది ఆ ప్రక్కగా వున్న కొలనును చూపించి.

"సరే మన ముగ్గురం కలిసే స్నానం చేద్దాం!" అన్నాడు శేఖర్.

"వద్దు గురూ! మీ రిద్దరూ కానీండి" అన్నాడు సత్తిబాబు.

"ఒకేయ్ యిది భయంకరమైన అడవి. ఇకమీదట ఏం చేసినా ముగ్గురం కలిసే చెయ్యాలి" అన్నాడు శేఖర్.

సత్తిబాబు 'సరే' అన్నాడు.

ముగ్గురూ కలసి జీపును ప్రక్కకు తోశారు. కావలసిన సామానును బయటకు తీశారు. తర్వాత జీపుమీద చెట్టు కొమ్మలు పరిచారు.

తర్వాత ముగ్గురూ స్విమ్మింగ్ బట్టలు వేసుకున్నారు. దాదాపు అరగంట సెలయేటి కొలనులో జలకాలాడారు.

తర్వాత మూడు రాళ్ళతో పొయ్యిని ఏర్పాటుచేసు కుని, వంట చేసుకున్నారు.

తృప్తిగా భోజనం చేసి సాయంత్రం నాలుగు గంటలకు నడక మొదలుపెట్టారు.

"నాకు భయంగా వుంది బాబూ!" అంది సుందరి.

"భయం దేనికి?" అడిగాడు సత్తిబాబు.

"నన్ను అనవసరంగా లాక్కొచ్చావు" సుందరి గొంతులో నిష్ఠూరం తొంగిచూస్తోంది.

"నేను నీకు ప్రతి విషయం ముందే చెప్పాను. తీరా ఇక్కడ వరకూ వచ్చాక ఇలా అంటే ఎలా?"

"ఏం సుందరీ నీకు నిజంగా మాతో రావటం ఇష్టం లేదా?" అడిగాడు శేఖర్.

"సరదాగానే వుందిగానీ, మరీ ఇంత థిక్ ఫారెస్టు అనుకోలేదు" అంది సుందరి చుట్టూ వున్న అరణ్యాన్ని చూస్తూ.

"అవును నేనూ ఇంత ఇదిగా వుంటుందనుకోలేదు" సత్తిబాబు కళ్ళలో బెదురు కనిపిస్తోంది.

ఇప్పుడు ఆ ఇద్దరికీ ధైర్యం చెప్పాల్సిన బాధ్యత శేఖర్ మీద పడింది.

అతని కళ్ళలో అప్పటివరకూ వున్న ప్రశాంతత ఒక్కసారిగా మాయమయింది. అతని కళ్ళముందు,

వాశిష్టశాస్త్రి, జయకర్, మిత్రభానులు మెదిలారు. అతడి పిడికిళ్ళు కోపంతో బిగుసుకున్నాయి.

"కమాన్ లెటజ్ మూవ్" అంటూ ముందుకు అడుగులు వేశాడు శేఖర్.

ద్రోవలో ఎవరికి తోచింది వారు మాట్లాడుతోన్నారు.

రాత్రి రెండుగంటలవరకూ అలా నడుస్తూనే వున్నారు.

"ఇంక నావల్ల కాదు, కాసేపు ఆగి బయలుదేరుదాం!" అంది సుందరి.

"వద్దు. రాత్రిళ్ళు మెలుకువగా వుండాలి. నిద్రపోవటం ప్రమాదం" అన్నాడు శేఖర్.

సుందరి ఇక ఎదురు చెప్పలేదు.

మళ్ళీ వాళ్ళ ప్రయాణం కొనసాగింది.

పదినిముషాలయినా పట్టుమని నడిచారో లేదో ప్రక్కనున్న తుప్పలన్నీ ఒక్కసారిగా కదిలాయి.

సత్తిబాబు వులిక్కి పడ్డాడు. "వెనక్కి తిరిగి పరుగెట్టండి" అన్నాడు.

అతని నోటంట ఆ మాట బయటకు రాకముందే వారిని నల్లటి ఆకారాలు చుట్టుముట్టాయి.

సుందరి గుండె దడదడ కొట్టుకుంది.

శేఖర్‌కు ఏమీ పాలుపోలేదు.

వాళ్ళు ముగ్గురూ ఆ ఆటవికుల చేతుల్లో చిక్కారు!

వాళ్ళు మాట్లాడే భాష అర్థంకావటంలేదుగానీ, వాళ్ళు తమని తమ నాయకుడి దగ్గరకు తీసుకుపోతోన్నారని అర్థంచేసుకున్నాడు శేఖర్.

మౌనంగా వాళ్లతో పాటు నడవటం మొదలుపెట్టారు ముగ్గురూ.

# 8

"ఏమిటి ఇక్కడ ఇళ్ళన్నీ ఖాళీగా వున్నాయి" అంది మిత్రభాను—ఎదురుగా ఖాళీగా వున్న ఒక గూడెం వయిపు చూపిస్తూ.

రాత్రంతా విరామం లేకుండా నడిచి జయకర్, మిత్రభాను లిద్దరూ ఒక మైదానంలాంటి ప్రాంతాన్ని చేరుకొన్నారు.

"ఈ చుట్టుప్రక్కల యేదో గూడెం ఉండివుంటుంది. జాగ్రత్తగా నడు" చెప్పాడు జయకర్.

పావుగంట నడిచాక వాళ్ళిద్దరూ ఒక ఆటవిక గూడాన్ని చేరుకొన్నారు.

దాదాపు నలభై గుడిసెలున్నాయి. దాదాపుగా గుడిసెలన్నీ ఒకే మాదిరిగా వున్నాయి. జయకర్ ప్రతి గుడిసె ముందుకూ వెళ్ళి పరిశీలనగా చూశాడు. అన్ని గుడిసెలముందూ, మూడేసి రాళ్ళతో ఏర్పాటు చేసిన పొయ్యిలున్నాయి. చాలా పొయ్యిలు మండుతున్నాయి. కొన్ని పొయ్యిలమీద కుండలున్నాయి. ఆ కుండలలో వున్న పదార్థాలు మాడిపోయి ఒకరకమయిన మాడు వాసన వేస్తున్నాయి.

"ఏమయివుంటారు బావా?" ఆమె కంఠంలో ఆత్రుత కనిపిస్తూంది.

"అదే నాకూ అర్థం కావటంలేదు అందరూ అనుకోకుండా అప్పటికప్పుడు బయలుదేరినట్లు తెలుస్తూంది. వంట ప్రయత్నాలు చేసుకుంటూ వుండగా వారికి ఎక్కడ నుండో కబురు వచ్చి వుంటుంది. ఎక్కడివి అక్కడ వదిలి పరుగెట్టారు."

"ఇక్కడ ఏదయిన ప్రమాదం సంభవించ బోతోం దేమో!"

"ఇక్కడి ప్రజలు ప్రమాదాలకు భయపడరు. సాధారణంగా ఎదురునిలిచి పోరాడతారు. నేను చెప్పానుకదా, ఈ మనుషు లెవరికయినా తమ వాళ్ళను నాగరికులు చంపేరన్న అనుమానం వస్తే వెదకటానికి బయలుదేర తారని. అలాంటప్పుడయినా ఇంట్లో యెవరో ఒకరు వుంటారు. అందరూ వెళ్ళిపోయారంటే ఈ చుట్టుపక్కల గూడెం వాళ్ళకు నాగరికులు దొరికి వుండాలి."

"అలా దొరికిన వాళ్ళను ఏం చేస్తారు?"

"ఏం చేస్తారు. మనకు తెలిసినదే. కొండదేవతలకు బలియిస్తారు. ఆ సంబరాన్ని చూడటానికి అయివుంటుంది. అందరూ బయలుదేరారు."

"మరి తోవలో మనకు ఎదురయి వుండాలిగా?"

"మనకు తెలియని ఎన్నో దార్లు ఇక్కడ వుంటాయి. మనకు పదిగంటలు పట్టిన ప్రయాణం అడ్డదార్లో వీళ్ళకు గంటో గంటన్నరో పడుతుంది."

జయకర్ ఒక పొయ్యిదగ్గర ఆగాడు. మిత్రభానును దగ్గరకు రమ్మని పిలిచాడు.

పొయ్యిమీద మగ్గిన కోడిమాంసం వుంది.

జయకర్ ఆ మాంసాన్ని పొయ్యి ప్రక్కనే వున్న రెండు దొన్నెలలోకి వంపాడు. భాను కిట్ లోంచి రస్కులు బయటకు తీసింది. ఇద్దరూ ఆ మాంసాన్ని తనివితీరా తిన్నారు.

"అమ్మయ్య! మళ్ళీ యెంతకాలం తర్వాత కడుపు నిండా తినటానికి అవుతుందో!" అన్నాడు జయకర్.

మిత్రభాను చిన్నగా నవ్వి వూరుకుంది. "ఇప్పుడు

మన ప్రోగ్రాం ఏమిటి?" అంది బద్ధకంగా ఆవులిస్తూ.

"నీకు నడిచే ఓపిక వుందా?"

"ఆ."

"అయితే ముందు మనం ఆ గూడానికి వెళ్దాం?"

"ఎలా?"

"నువ్వు నా వెనుకే రా" అంటూ కిట్‌ను భుజానికి తగిలించుకుని ముందుకు నడిచాడు జయకర్.

మిత్రభాను కూడా సరంజామాను తీసుకుని అతని వెనుక బయలుదేరింది.

అయిదు రోజులుగా ఆ అరణ్యంలో తిరగటంవలన వాళ్ళలో ఇదివరకటి బెరుకులేదు. అందులోనూ పగటి ప్రయాణం పెద్ద కష్టంగాలేదు.

తుప్పలు తుప్పలుగా వున్న ప్రాంతంలో చిన్న కాలి బాట వుంది. ఆ బాటను అనుసరిస్తూ ముందుకు సాగి పోయారు ఇద్దరూ.

గంటసేపు నడిచాక వాళ్ళకు దూరంగా డప్పుల మోత వినపడింది.

"నా అంచనా తప్పుకాలేదు. అక్కడేదో బలికార్య క్రమం జరుగుతోంది" అన్నాడు జయకర్.

"అవును. ఆ మోత చాలా భయంకరంగా వుంది కదూ?" అంది మిత్రభాను. ఆమె మనసు పరిపరి విధాల పోతోంది. పొరపాటున తాము ఆటవికులకు దొరికినా అటువంటి చావుబాజాను వినటమేకాదు, స్వయంగా ఆ క్రతువులో సమిధలుగా మారొచ్చు అనుకుని సన్నగా వణికింది.

"రా!" అంటూ జయకర్ ఆమె చెయ్యి పుచ్చు కొన్నాడు.

అంతలో వున్నట్టుండి డప్పుల మోత ఆగిపోయింది.

"బలియ్యటం అయిపోయిందంటావా?" అడుగుతోంది మిత్రభాను.

జయకర్ ఆమె మాటలను వినిపించుకోవటంలేదు. అతడి పంచేంద్రియాలు అక్కడ జరుగుతోన్న దానిమీద కేంద్రీకృతమయ్యాయి.

"భానూ! నీకు గోల వినిపించటంలేదూ?" అడిగాడు జయకర్ వున్నట్టుండి.

మిత్రభాను చెవులు రిక్కించింది. "అవును బావా వాళ్ళంతా గోలగా ఏదో భయంగా అరుస్తూన్నట్లున్నారు" అంది.

"భానూ! క్విక్ పరుగెట్టు. కొంతమంది ఇటువయిపు పరుగెట్టుకు వస్తూన్నారు" అంటూ ఆమె చేతిని దొరక బుచ్చుకుని ప్రక్కదార్లోకి పరుగు పెట్టాడు.

ఇద్దరూ శక్తికొద్దీ పరుగు పెడుతోన్నారు.

చాలా దూరం పరుగెట్టారు.

ఇంకా వెనకాల అరుపులు వినబడుతోనే వున్నాయి.

"వాళ్ళంతా ఇందాక మనం వున్న ప్రాంతానికి వచ్చి వుంటారు. వుయార్ లక్కీ టిల్ నా!" అన్నాడు జయకర్.

మిత్రభాను ఆ పరిసరాలను వింతగా చూస్తూంది.

"బావా! నిన్న రాత్రి మనం ఇక్కడే కదూ ఆ కొండచిలువ అరుపు విన్నాం" అంది.

జయకర్ చుట్టూ చూశాడు. "అవును. రాత్రంతా నడిచిన దూరాన్ని ఒక గంటలో దాటేశాం" అన్నాడు. అలా అంటూ చటుక్కున మాటలు ఆపి ముందుకు నడిచాడు. అక్కడ నేలమీద చిన్న అట్టముక్క వుంది.

ఎండకు ఎండి, మంచుకు తడిసి పీచుపీచుగా వుంది.

జయకర్ దానిని అందుకొన్నాడు. బాగా పరిశీలించి చూశాడు. అతడి కళ్ళు మెరిశాయి. "భానూ! ఇది మా ప్రొఫెసర్ గారి విజిటింగ్ కార్డు" అన్నాడు ఆనందంగా.

"ఏది, అంకుల్ విజిటింగ్ కార్డా!" ఆశ్చర్యంగానూ, వుత్సాహంగానూ ఆ కార్డుకేసి చూసింది మిత్రభాను.

"అవును మా గురువుగారు ఇక్కడే ఎక్కడో వుండి వుంటారు" అన్నాడు జయకర్.

మిత్రభాను ముందుకు చూసింది. అక్కడ ఒక మందిరం కనబడింది. "బావా! మనం కాసేపు ఆ మందిరం దగ్గర కూర్చుందామా?" అంది మందిరాన్ని చూపిస్తూ.

జయకర్ 'సరే' అనబోయాడు.

అంతలో అరణ్యం అదిరిపోయేలా పనిగుడ్డు "కేర్ కేర్"మంది.

"సరిగ్గా ఇక్కడే కదూ నిన్న ఆ కేక వినిపించింది" అన్నాడు జయకర్.

ఆలోచనతో అతని భృకుటి ముడిపడింది. "ఆ కొండ చిలుక నిన్నటినుండీ ఇక్కడే వుందా? అయినా ఎక్కడో ఆఫ్రికన్ కొండచిలుక గురించి గురువుగారు చెప్పారు. మరి దేమిటి?"

"అవును బావా! నిన్న ఇక్కడే వినపడింది" అంది మిత్రభాను.

వారి ఆలోచనలకు అంతరాయం కలిగిస్తూ వెనుక నుండి అరుపులు ఎక్కువయ్యాయి.

జయకర్ ఇక తాత్సారం చెయ్యలేదు. "పద" అంటూ మందిరంకేసి పరుగెట్టాడు.

వెనుక అడుగుల శబ్దం వినిపిస్తోంది. అయినా వాళ్ళు

వెనక్కి తిరిగిచూడకుండా మందిరం దగ్గరకు చేరుకొన్నారు.

వాళ్ళు మందిరాన్ని చేరుకొన్నారో లేదో కొండచిలువ అరుపు ఆగిపోయింది.

“విచిత్రంగా లేదూ!” అంది భాను.

మాట్లాడొద్దని సంజ్ఞ చేశాడు జయకర్.

“ఎవరో మందిరం దగ్గరకు వచ్చారు, జాగ్రత్త!” అన్నాడు. ఇద్దరూ మందిరానికి అనుకుని వున్న చిన్న కొట్టు గదిలో దూరారు.

మిత్రభానుకు భయం భయంగా వుంది. కొండచిలువ గానీ ఆ గూట్లో వుందేమోనని ఆమె భయం.

పైన ఎవరో మందిరం తలుపు తీశారు. ఏవో దొర్లించినట్లు, లాగినట్లు, చప్పుళ్ళు—తర్వాత నిశ్శబ్దం.

పదినిముషాలు పోయాక నెమ్మదిగా మాటలు వినిపించాయి.

“వాళ్ళంతా ఇక్కడకు వచ్చారేమో!” అంది మిత్రభాను భయంగా.

“వచ్చినా మనం చెయ్యగలిగింది ఏమీ లేదు. ఏం జరుగుతుందో చూద్దాం. అంతదాకా వస్తే నా చేతిలో యెలాగూ పిస్టల్ వుంది” అన్నాడు జయకర్.

“అబ్బా!” పైనుంచి బాధగా వినవచ్చింది.

“అది నాకు బాగా పరిచయమయిన స్వరంలా వుంది” అన్నాడు జయకర్.

“అవును నాకూ బాగా పరిచయమే!”

పైన ఘర్షణ జరుగుతోంది ఈసారి మాటలు గట్టిగా స్పష్టంగా వినపడుతున్నాయి.

“అయ్యో వాళ్ళు ఆటవికులు కాదు” అన్నాడు

జయకర్.

"అది అంకుల్ మాటలా వుంది" అంది మిత్రభాను.

జయకర్ సందేహించలేదు. చటుక్కున బయటకు వచ్చాడు.

అదే అతడు చేసిన పొరబాటు.

అలా బయటకు వచ్చాడో లేదో, ఇద్దరు అటవికులు అతడిని కమ్ముకున్నారు.

బయటకు రాబోయిన మిత్రభాను ఆ దృశ్యం చూసి లోపలే వుండిపోయింది.

జయకర్ వదిలిన కిట్‌ను వెదకింది.

కిట్‌లో మరో పిస్తోలు వుంది.

పిస్తోలును తయారుగా వుంచి నెమ్మదిగా బయటకు వచ్చింది.

# 10

ముందు నడుస్తూన్న అటవికుడు తప్పించుకుపోకుండా రాబర్టు అతడిని అనుసరిస్తూన్నాడు.

అతడి దృష్టి అంతా అటవికుడిమీదే వుంది.

అటవికుడు ఆ అడవి దారుల్లో చాలా మామూలుగా నడుస్తూన్నాడు.

అలవాటయిన మార్గంగుండా ముందుకు సాగిపో తోన్నాడు.

రాబర్టు ఒక్కసారిగా ఆగాడు. వెనక దూరంగా అడుగుల చప్పుడు వినిపించింది. అతడికి ఎందుకో అను మానం వచ్చింది.

అతడికి నిన్నటనుండీ అనుమానంగానే వుంది. ఎవరో తనను అనుసరిస్తూన్నారు—ఎవరది?

ముందు తనను అనుసరించేవాడి పనిపట్టాలి.

ఆ ఆలోచన రాగానే రాబర్టు చెట్లచాటుకు తప్పుకొన్నాడు.

రాబర్టు అలా చేస్తాడని, అతనిని అనుసరిస్తూన్న వ్యక్తి వూహించలేదు.

రాబర్టు ముందుపోతోన్న వ్యక్తిని అనుసరిస్తాడనుకొన్న అతడి అంచనా తారుమారయ్యింది. ఏం చెయ్యాలో పాలుపోక అలానే నిలబడిపోయాడు. వుండి వుండి అటవికుడు దూరం అవుతోన్నాడు.

చెట్టు వెనక్కి వెళ్ళిన రాబర్టు అక్కడ నిలబడలేదు. చెట్లను చాటుగా చేసుకుని వెనక్కి అడుగులు వేశాడు. ఈసారి అతడిని అనుసరిస్తూన్న వ్యక్తి అతడి కళ్ళబడ్డాడు.

"నాగన్నా!" పళ్ళు పటపట కొరికాడు రాబర్టు.

వీడికి ఈ విషయం ఎలా తెలిసింది. అయినా తనను ఎలా అనుసరిస్తూ వచ్చాడు. అప్పుడు తట్టింది రాబర్టుకు. అవును....అలానే అయుండాలి. తనకి నాగన్న చాలా విషయాలలో అడ్డుతగులుతోన్నాడు. ఈసారి వాడిని ప్రాణాలతో వదలకూడదు....

రాబర్టు మోకాలి దగ్గరనుండి పటకా కత్తిలాంటి ఆయుధాన్ని తీశాడు.

నెమ్మదిగా చప్పుడు చెయ్యకుండా వెనక్కి అడుగులు వేశాడు.

నాగన్న చూపంతా దూరంగా నడుస్తూన్న అటవికుడి మీదే వుంది.

రాబర్టు చెట్ల బయటకు వచ్చాడు.

నెమ్మదిగా నాగన్న వెనక్కు చేరుకొన్నాడు. కత్తిని పైకెత్తాడు.

వెనక అలికిడి కావటంతో నాగన్న వెనక్కు తిరిగాడు

కాని అప్పటికే ఆలస్యం అయిపోయింది.

రాబర్టు చేతిలోని కత్తి క్రిందకు దిగింది.

నాగన్న పుర్రెను బద్దలు కొట్టుకొంటూ క్రిందకు జారిపోయింది.

చిన్న మూలుగయినా మూలగకుండా నాగన్న క్రిందకు ఒరిగిపోయాడు.

అతని శవంవయిపు ఒకసారి చూశాడు రాబర్టు. కత్తిని అతడి బట్టలతో నే శుభ్రంచేసి యథాస్థానంలో వుంచుకొన్నాడు. శవాన్ని ప్రక్కకు లాగేసాడు.

అడవి మార్గం వయిపు చూశాడు.

ఆటవికుడు చాలాదూరం వెళ్ళిపోయాడు.

రాబర్టు పరుగందుకొన్నాడు.

పదినిముషాలలో ఆటవికుడికి పాతిక గజాల వెనక్కు వచ్చాడు.

ఆటవికుడు ఒక్కసారి ఆగాడు.

సంచిలోంచి సిగిరెట్ ను బయటకు తీశాడు. పెదాల మధ్య పెట్టుకొని వెలిగించాడు. గుండెలనిండా పొగ తీసుకు వదిలాడు. ఒక్కసారి ఆయాసం తీర్చుకుని మళ్ళీ నడవడం ఆరంభించాడు.

అతడు నడక ప్రారంభించిన అయిదునిముషాల తరువాత, రాబర్టు అతడిని అనుసరించటం మొదలు పెట్టాడు.

పావుగంట గడిచింది.

అంతలో జేబులో వున్న ట్రాన్సిమీటర్ 'బీప్, బీప్'మనటం మొదలు పెట్టింది.

రాబర్టు ట్రాన్సిమీటర్ని బయటకు తీశాడు. స్విచ్ ఆన్ చేసి "హలో హలో" అన్నాడు.

అటువయిపునుండి సమాధానంలేదు.

ఏం జరిగింది. తను సుందరికి ట్రాన్స్‌మీటరు ఇచ్చాడు. సుందరి ట్రాన్స్‌మీటరు ఆన్ చేసింది. కానీ సమాధానం చెప్పటంలేదు. ఏదో జరిగింది—అది చెప్పటానికే సుందరి తనను కాంటాక్టు చేసింది.

ఇప్పుడు ఏం చెయ్యాలి? బహుశః ఆమె ప్రమాదంలో వుండివుంటుంది.

ముందు సుందరిని రక్షించాలి. ఆమె ద్వారానయినా శాస్త్రి—విషయాన్ని బయట పెడతాడన్న ఆశ తనకు వుంది—ఎలాగయినా సరే ముందు సుందరిని రక్షించాలి. అందుకు ముందుపోతున్న ఆటవికుడి సహాయం తీసుకోవాలి.

ఆ ఆలోచన రాగానే రాబర్టు గబగబా అడుగులు వేస్తూ; ఆటవికుడిని చేరుకొన్నాడు.

"మీరా!" అన్నాడు ఆటవికుడు ఆశ్చర్యంగా.

రాబర్టు అతడితో అయిదునిముషాలు మాట్లాడాడు. ఆటవికుడు అడవిలో ఒకవయిపు చూపించాడు.

"ఇలా వెళితే దంతేశ్వరీదేవి మందిరం ఒకటొస్తుంది. మీకోసం నేనక్కడ చూస్తూ వుంటాను" అని వడివడిగా అడుగులు వేస్తూ వెళ్ళిపోయాడు.

అతడు చూపించినవయిపు బయలుదేరాడు రాబర్టు.

# 11

"మనని ఏం చేస్తారంటావు?" సత్తిబాబు దాదాపుగా వణికిపోతోన్నాడు.

"సినిమాలలో చూడటం లేదూ! అలానే మనల్ని ఏ దేవతకో దెయ్యానికో బలిస్తారు కాబోలు" అన్నాడు శేఖర్.

సత్తిబాబు దాదాపుగా ఏడిచినంత పని చేశాడు.

ముగ్గురికీ చేతులు వెనక్కు విరిచి తాళ్ళతో కట్టి మరీ నడిపిస్తూన్నారు. తాళ్ళ కత్తిడికి చేతులు ఒరిసి పోతోన్నాయి.

సుందరి ఆలోచిస్తూంది. చేతులు స్వాధీనంలో వుంటే బావుణ్ను. "ఎలా?"

నడుస్తూన్నదల్లా ఒక్కసారి ఆగింది సుందరి.

"ఎందుకు ఆగావు?" వాళ్ళ భాషలో అడిగారు ఆటవికులు.

సుందరి చిటికినవ్రేలు ఎత్తి చూపించింది.

ఆటవికులకు అర్థం కాలేదు. నడవమన్నట్లు ముందుకు తోశారు.

సుందరి బాధ నటించింది. చేత్తో పొట్ట చూపించింది.

వాళ్ళకు అర్థం కాలేదు.

సుందరి సిగ్గు విడిచింది. అక్కడ చేతితో తడిమి చూపించింది.

ఆటవికులకు ఈసారి అర్థమయింది.

ఆమె కట్లను విప్పారు. చెరో ప్రక్క ఇద్దరు బాడీ గార్డులా నడుస్తూ తోవప్రక్కకు తీసుకొని వెళ్ళారు.

సుందరి వారిద్దరి మధ్యనా నిలబడింది.

"కానీ!" అన్నట్లు చూశారిద్దరూ.

సుందరి క్రింద కూర్చుంది.

చీకటిగా వుంది.

నెమ్మదిగా చేతిని బ్లవ్ జ్ లోకి చొనిపింది. చేతిలో ట్రాన్స్మిటరు తగిలింది. బటన్ నొక్కి లేచి నిలబడింది.

మళ్ళీ ఆమె చేతులకు తాళ్ళను బిగించారు—ఆటవికులు.

మళ్ళీ నడక ప్రారంభమయింది.

ఉదయం ఆరు అవుతోందనగా వాళ్ళు ఒక మైదానం దగ్గరకు వచ్చారు.

అప్పటికే మైదానం చిన్నా పెద్దా జనంతో నిండి పోయి వుంది.

బందీలయిన ముగ్గురు నాగరికులనూ చూసి అందరూ గోలగా అరిచారు.

పెద్ద తిన్నె మీద ఒక ముసలతను కూర్చుని వున్నాడు.

అతడు ఆ గూడెం పెద్ద కాబోలు.

అతడు తన వాళ్ళకు ఏదో చెప్పాడు.

సుందరి త్రయాన్ని మూడు విడివిడి రాటలకు కట్టారు.

సత్తిబాబు బట్టలన్నీ చెమటతో తడిసిపోయాయి.

నాయకుడు చేతిని పైకెత్తాడు. ఒక్కక్షణం ఆ ప్రాంతం అంతా నిశ్శబ్దం ఆవరించుకుంది. మరునిముషం సన్నగా డప్పుల మోత ఆరంభమయింది.

పదిమంది ఆటవికులు మైదానం మధ్యకు వచ్చి లయబద్ధంగా నాట్యం మొదలు పెట్టారు.

తరువాత నాయకుడు శేఖర్ వయిపు చేతిని చూపించాడు. ఒక్కసారిగా అందరూ గోలగా అరిచారు.

శేఖర్ కట్లను వూడదీశారు.

నాయకుడి ప్రక్కనే ఒక చిన్న దేవతా విగ్రహం వుంది.

ఆ విగ్రహం ఎదురుగా శేఖర్‌ను మోకాళ్ళమీద కూర్చోపెట్టారు. శేఖర్‌కు తెలుసు — తన ప్రాణం పోతోందని. అయినా అతడికి బాధగాలేదు. అతడి బాధల్లా ఒక్కటే. పోయేలోగా మిత్రభానును నలిచెయ్యాలి. ఆ జయకర్ గాడు వలవలా ఏడవాలి. వీలుంటే వాశిష్టశాస్త్రిని కూడా అంతం చెయ్యాలి, అనుకొన్న

దొకటి జరిగింది మరొకటి.

నాయకుడు యేవో మంత్రాల్లాంటివి చదివాడు.

తరువాత సత్తిబాబువైపు చూపించాడు.

సత్తిబాబు కట్లు విప్పారు. అతడికి దాదాపు స్పృహ తప్పింది.

శేఖర్ దగ్గరకు పెద్ద కొటకత్తిని తీసుకువచ్చాడు ఒక వ్యక్తి. దేవతకు మోకరిల్లి ప్రణామం చేశాడు—

నాయకుడివైపు చూశాడు.

నాయకుడు తల వూపాడు.

కత్తి పైకి లేచింది.

సత్తిబాబు భయంతో కళ్ళు మూసుకొన్నాడు. శేఖర్ స్థానంలో తనను వూహించుకొని భోబేలెత్తి పోతున్నాడు. అతడు తన చూపును ఒక్క క్షణం సుందరి వైపు నిలిపాడు. అతడికి మతిపోయింది. ఆమెను పూర్తి నగ్నంగా వెదురు బొంగుకు కట్టారు. ఆమె అదేమీ పట్టనట్లు కులాశాగా చూయింగ్ గమ్ నములుతోంది.

"ఏమిటి ఈ మెకు ఇంత ధైర్యం?" అనుకొన్నాడు సత్తిబాబు.

తన వంటిమీద కూడా కట్ డ్రాయర్ తప్ప మరొకటి లేదు. తన కట్లు విప్పినప్పుడు బూట్లను కూడా తీసేశారు.

"మరి శేఖర్ బట్టలను యెందుకు విప్పలేదో!" అనుకొన్నాడు సత్తిబాబు.

నాయకుడు చేతిని వూపాడు.

శేఖర్ మెడమీదకు కత్తి దిగసాగింది....

అంతే! చెవులు చిల్లులుపడేలా పెద్ద శబ్దమైంది. మైదానం అంతా పొగ క్రమ్ముకుంది.

ఆ పొగలో ఒకరికి ఒకరు కనిపించటంలేదు.

చాలామంది స్పృహతప్పి పడిపోతోన్నారు.

మిగిలినవాళ్ళు గోలగా పరుగెడుతోన్నారు.

సత్తిబాబు ఒక్కసారి ఒళ్ళు విరుచుకొన్నాడు.

గబగబా సుందరిని కట్టిన రాటవైపు పరుగెట్టాడు. అక్కడ సుందరి లేదు. ఆమె గుడ్డలు మాత్రం అక్కడే వున్నాయి.

అతడు దేవతా విగ్రహం దగ్గరకు వెళ్ళే ధైర్యం చెయ్యలేకపోయాడు. శేఖర్ అన్యాయంగా బలైపోయాడు. ప్రాణంలేని అతడిని చూసి తను తట్టుకోలేడు. సత్తిబాబు ఇక ఆలోచించలేదు. పారిపోతున్న మనుషుల వెనుక తనూ పరుగెట్టాడు.

## 12

వాశిష్ట శాస్త్రి గదిలో అసహనంగా పచార్లు చేస్తోన్నాడు. రాత్రి సంఘటన జరిగాక అతనికి తప్పించుకోగలననే ఆశ పూర్తిగా పోయింది. ఇక ఆలోచించి మనసు పాడుచేసుకోవడం అనవసరం.

శాస్త్రి మంచంవైపు అడుగులు వేశాడు.

మంచంమీద కూర్చోబోయాడు.

అంతలో దూరంగా డప్పుల మోత వినబడింది. అదేమిటో అతడికి తెలుసు. నాగరికులు దొరికితే ఆటవికులు వారిని దేవతకు బలిస్తారు. ఆ సందర్భంలో మ్రోగించే చావుబాజా అది.

ఒకవేళ జయకర్ గానీ వాళ్ళకు దొరకలేదు కదా....?

ఈ ఆలోచన రాగానే శాస్త్రి గుండె ఒక్కక్షణం కొట్టుకోవటం మానేసింది. అప్రయత్నంగా అతని కళ్ళు

కదయ్యాయి.

శాస్త్రి గోడవైపు అడుగులు వేశాడు.

టీపాయ్ యెక్కి గోడ బొర్రలోంచి బయటకు చూశాడు.

అంతే! ఎదురుగా కనపడిన దృశ్యం చూసి అతని ఒళ్ళు పులకరించింది!

జయకర్, మిత్రభానులు మందిరంవైపే పరుగెట్టుకు వస్తోన్నారు.

శాస్త్రి గట్టిగా అరవబోయాడు.

అది ప్రమాదం అని గ్రహించి మళ్ళీ రాత్రి ట్రిక్కునే ఉపయోగించాడు. కొండచిలువ కేక మొదలు పెట్టాడు.

జయకర్ ఒక్కసారి ఆగి మందిరంవైపు చూపించి, మిత్రభానుతో యేదో చెప్పాడు. తర్వాత యిద్దరూ మందిరంవైపు పరుగెట్టుకురాసాగారు.

శాస్త్రిలో హుషారు పెరిగింది.

అరుపును పెద్దది చేశాడు.

కానీ అతని హుషారు యెంతోసేపు నిలబడలేదు.

దూరంగా అతనిని బంధించిన ఆటవికుడు కనిపించాడు.

శాస్త్రికి ముచ్చెమటలు పోశాయి. అతను కూడా మందిరంవైపే వస్తోన్నాడు. అతడు జయకర్‌ను, మిత్రభానును చూస్తే ప్రమాదం. "ఎలా ఇద్దర్నీ అలర్టు చెయ్యాలి? ఏం చెయ్యాలి?" శాస్త్రి వున్నట్టుండి అరవటం మానేశాడు.

జయకర్ మందిరం గోడ దగ్గరకు వచ్చేశాడు.

శాస్త్రి అతన్ని పిలుద్దామనుకొన్నాడు. కాని ఆటవికుడు మరో దారిలోంచి మందిర ద్వారంవైపు వచ్చే

కాడు.

తాళం తీస్తోన్న చప్పుడు వినిపించి శాస్త్రి మామూలుగా మంచం దగ్గరకు వచ్చి పడుకుండి పోయాడు.

తలుపు తీసుకుని ఆటవికుడు లోపలకు వచ్చాడు.

“గుడ్ మార్నింగ్!” అన్నాడు.

శాస్త్రి మాట్లాడలేదు.

“ఎందుకు మొండితనం? ఆ మూలికల గురించి చెప్పి బయట పడొచ్చుగా” అన్నాడు ఆటవికుడు.

“ఇంకా ఈ దాగుడుమూత లెందుకు? నేను నిన్ను గుర్తుపట్టాను” అన్నాడు శాస్త్రి.

“నువ్వు నన్ను గుర్తుపట్టేవని తెలుసు. పోనీ మన స్నేహాన్నయినా పురస్కరించుకొని ఆ మూలికల రహస్యాన్ని చెప్పు.”

“ఎందుకు....? ఆ రహస్యాన్ని తెలుసుకుని యేం చేస్తావు?”

“మేము దాన్ని మార్కెట్లో రిలీజ్ చేస్తాము. ప్రజోపయోగం జరుగుతుంది.”

శాస్త్రి చిన్నగా నవ్వాడు. “కంగారెందుకు? మేమే దాన్ని ప్రజలకు అందిస్తాం. అప్పుడు నువ్వే దాన్ని మార్కెట్ చేసుకో!” అన్నాడు.

“అప్పుడు మాతో పాటు చాలామంది దాన్ని తయారు చేస్తారు. అది మాకు ఇష్టంలేదు. అది ఒక్కరి సొత్తే అవ్వాలి.”

“సారీ! అలాంటప్పుడు అది కోయిలాగుల చేతిలో వున్నా ఒకటే మీ చేతిలో వున్నా ఒకటే మీ చేతులలో వున్నా ఒకటే! ఇంత కష్టపడింది దాన్ని ఏ కొందరికో

అందించటానికి కాదు" కచ్చితంగా చెప్పాడు శాస్త్రి.

అతడు విచిత్రంగా నవ్వాడు. "నీ చేత ఆ విషయం యెలా చెప్పించాలో తెలుసు" అంటూ గుమ్మం బయటకు చూశాడు.

అతని మొహం వికసించింది.

రాబర్టు యెవర్నో బరబరా ఈడ్చుకు వస్తోన్నాడు.

ప్రక్కనే సుందరి నడుస్తోంది.

ఆమె ఒంటిమీద చిన్న పావడా లాంటిది తప్ప మరోటి లేదు.

## 13

మైదానం అంతా పొగతో నిండగానే అక్కడకు రాబర్టు వచ్చాడని గ్రహించింది సుందరి.

గొంతు పెగల్చుకుని పిలుద్దామనుకుంది.

కానీ అంతలోనే పక్కన ఎవరో వచ్చి ఆగినట్లనిపించి అటువైపు చూసింది. రాబర్టు ఆమె దగ్గరకు వచ్చి కట్లు విప్పాడు.

సుందరి అతనికి థాంక్స్ చెప్పి క్రింద పడివున్న బట్టలను తీసుకోబోయింది. చేతికి, చిరిగిన చీర తగిలింది.

"టైమ్ లేదు. త్వరగా రా!" అన్నాడు రాబర్టు.

సుందరి తాను దిగంబరంగా వున్నాననే సంగతి ప్రక్కన పెట్టి చేతికందిన చీరముక్కతో రాబర్టును అనుసరించింది.

ఇద్దరూ పిక్క సత్తువకొద్దీ పరుగందుకొన్నారు.

దాదాపు ఒక గంట పరుగెట్టాక వాళ్ళు దాతేశ్వరి దేవి మందిరందగ్గరకు వచ్చారు.

రాబర్టు ఒక్కక్షణం ఆగి వూపిరి పీల్చుకొన్నాడు.

నింపాదిగా మందిరంవైపు అడుగులు వేశాడు.

మందిరం దగ్గరవుతోందనగా మందిరం గోడ ప్రక్క నుండి ఒక యువకుడు బయటకు వస్తూ కనిపించాడు రాబర్టుకు.

"జయకర్!" అంటూ గొణిగింది సుందరి.

రాబర్టు ఒక్కసారిగా ఎలర్టయ్యాడు. ఏం చెయ్యాలా? అని ఆలోచించాడు. అప్పుడే మందిరంవైపు ఇద్దరు ఆటవికులు వచ్చారు.

ఇద్దరూ రాబర్టును చూసి విష్ చేశారు. వారిద్దరూ ఆటవికులు కారు. రాబర్టు పార్ట్నర్ మనుషులు. ఇంత కాలం వాళ్ళిద్దరినీ అనుచరులుగా చూపినది కూడా వాళ్ళే.

రాబర్టు వాళ్ళకు జయకర్‌ను చూపించాడు.

వాళ్ళిద్దరూ ఒక్కక్షణం కూడా ఆలస్యం చెయ్యలేదు. అమాంతం జయకర్ మీద పడ్డారు.

రాబర్టు అతిడి తలమీద బరువయిన రాయితో కొట్టాడు. జయకర్ స్పృహతప్పి తల వాల్చేశాడు.

అతడిని ఈడ్చుకుంటూ మందిరం ద్వారాన్ని చేరుకున్నాడు రాబర్టు.

ఆటవిక వేషంలో వున్న అనుచరులిద్దరూ జయకర్‌ని ఒక స్థంభానికి కట్టేశారు.

"ఏమంటున్నాడు శాస్త్రి?" అడిగాడు రాబర్టు, తన పార్ట్నర్‌ను చూసి.

అతడు పెదవి విరిచాడు.

రాబర్టు, సుందరి వైపు చూసి సైగ చేశాడు.

సుందరి తలవూపి లోపలకు వెళ్ళింది.

మంచంమీద శాస్త్రి కూర్చొని వున్నాడు.

"గుడ్ మార్నింగ్!"

శాస్త్రి ఆమెవయిపు తిరిగాడు. "నువ్వా?...." అన్నాడు.

"ఏం గుర్తులేనా?" అడిగింది సుందరి.

శాస్త్రి గొంతులో తడారిపోయింది. "ఏం ఏం.... ఏం కావాలి?" అన్నాడు మాటలు కూడగట్టుకునే ప్రయత్నంలో.

సుందరి విలాసంగా నవ్వింది. మంచంమీద శాస్త్రి ప్రక్కగా కూర్చుంది. అలా కూర్చున్నప్పుడు వంటి మీదున్న ఆచ్ఛాదన కాస్త క్రిందకు జారిపోయింది.

శాస్త్రి ఆమెను అసహ్యంగా చూసి దూరంగా జరిగాడు.

సుందరి కళ్ళలోంచి నిప్పులు రాలాయి.

"ఏం అప్పుడులేని సిగ్గు, అభిమానం ఇప్పుడు ముంచుకొచ్చాయా అయ్యగారికి?" అంది రుసరుసలాడుతూ.

శాస్త్రి బాధగా కళ్ళు మూసుకున్నాడు.

సరిగ్గా ఆరునెలల క్రితం జరిగిన సంఘటన అతని కళ్ళ ముందు మెదిలింది.

అవి వేసవి రోజులు.

యూనివర్సిటీ హాస్టల్సు మూసేశారు.

ఆ రోజు—డిపార్టుమెంట్ లో శాస్త్రి ఒక్కడే వున్నాడు.

అప్పుడు మెరుపుతీగలాంటి అమ్మాయి లోపలకు వచ్చింది. "నమస్కారం సార్!" అంది.

వాశిష్టశాస్త్రి ఆమెవైపు చూసి "ఏం కావా లమ్మా?" అన్నాడు.

"నేను ఉత్కళ్ లో బయోకెమిస్ట్రీ చేశాను సార్! ఇంటిర్ డిసిప్లనరీగా ఫార్మసీలో రిసెర్చి చెయ్యాలనుకొం

టోన్నాను. దానికి యెంతవరకూ అవకాశం వుందో తెలుసుకుందామని వచ్చాను" అంది సుందరి.

"ఏ ఏరియాలో?" శాస్త్రి సబ్జెక్టులోకి దిగి పోయాడు.

"ఎడిక్షన్సుమీద!"

"మంచి సబ్జెక్టమ్మా! కానీ నాకు దాంతో పెద్దగా పరిచయంలేదు. రెడ్డిగారని—ఆయనకు కొంచెం పరిచయ ముంది. ఆయన నీకు ఎక్స్‌టర్నల్ గైడ్‌గా వుంటారు. నీ ఫాకల్టీ నుండి, ఇంటర్నల్ గైడ్; కావాలి. ఇద్దరు గైడులూ, సంబంధిత హెడ్‌లూ వాళ్ళ ఆమోదాల్ని పంపాలి. తర్వాత విషయాన్ని బోర్డు ఆఫ్ రిసర్చి స్టడీస్ ముందు వుంచుతారు. ఛైర్మన్ నాకు బాగా తెలుసు. నేను రికమెండ్ చేస్తాను" అన్నాడు శాస్త్రి.

"థాంక్స్, మాస్టారూ!" అంటూ సుందరి బాగ్ లోంచి చాక్లెట్ తీసి ఇచ్చింది.

శాస్త్రి చాక్లెట్ తీసుకుని చప్పరించాడు. అంతే కళ్ళు తిరిగినట్లయింది.

మెలుకువ వచ్చి చూసేటప్పటికి యెదురుగా సుందరి యేడుస్తూ వుంది. జుత్తు రేగిపోయి, బట్టలు చిరిగిపోయి వున్నాయి.

"ఏం జరిగింది?" అన్నాడు శాస్త్రి గాభరాగా.

"ఏముంది? ఆడపిల్లను—ఒంటరిగా దొరికాను. మీ పశుబలం నామీద ప్రయోగించారు. ఓడిపోయాను" అంది సుందరి వెక్కిళ్ళ మధ్య.

శాస్త్రి నిరుగారిపోయాడు. జీవితంలో అతను ఇటు వంటి పనికి యేనాడూ పాల్పడలేదు. తను అంత నీచ మైన పని చేస్తానని అతనికి నమ్మకంలేదు. కానీ ఎదురుగా

ఒక ఆడపిల్ల 'నన్ను పాడుచేశావని' చెబుతోంటే నమ్మక యేం చేస్తాడు? నిట్రాటలా నిలబడిపోయాడు.

విషయం పదిమందికీ తెలిస్తే తన పరువేం కావాలి?

సుందరి యేడుస్తూనే వెళ్ళిపోయింది. మళ్ళీ ఇప్పుడు ప్రత్యక్షమైంది.

"ఈమె ఈ అడవి మధ్యకు యెందుకు వచ్చింది? యెలా వచ్చింది?...." శాస్త్రి మెదడులో ఆలోచనలు సుళ్ళు తిరుగుతున్నాయి.

అతడి ఆలోచనలను పసిగట్టినట్లు సుందరి చిన్నగా నవ్వింది. "ఆ మూలికల గురించి వివరంగా చెప్పండి! మీరు నాకు చేసిన అన్యాయం గురించి మర్చిపోతాను" అంది.

శాస్త్రి పళ్ళు పటపటా కొరికాడు. అతడికి ఇప్పుడర్థమవుతోంది. తను యే తప్పూ చెయ్యలేదు. సుందరిని బ్రీఫ్లాన్డ్‌గా తనమీద ప్రయోగించారన్నమాట. ఆ చాక్లెట్ తినగానే స్పృహపోయింది. అప్పుడే తను అనుమానించాల్సింది. "తప్పు చేశానేమో!" అన్న బాధ అతనికి ఆ క్షణంలో మారం అయ్యింది. శాస్త్రి ఆమెను చూసి "పెళ్ళి కావలసిన పిల్లవి? ఎందుకు నిండు జీవితాన్ని ఇలా తగలేసుకొంటావు?" అన్నాడు జాలిగా.

సుందరి కిలకిలా నవ్వింది. "ఆ బాధ మీ కెందుకు గానీ ముందు నే నడిగిన దానికి సమాధానం చెప్పండి!" అంది.

"దయచేసి ముందు నువ్వు బట్టలు కట్టుకో!" అన్నాడు అసహ్యంగా. ఆమెవయిపు తన చొక్కాను విసిరాడు.

ఆమె ఆ చొక్కాను నిర్లక్ష్యంగా అందుకుని తొడు

క్కుంది. పావడాను లుంగీలా చుట్టుకుంది. "చెప్పండి!" అంది.

"సారీ! ఆ విషయాలు చెప్పాల్సింది మీకు కాదు."

సుందరి అదోలా నవ్వింది. "యూనివర్సిటీలో నీ పరువేం అవుతుందో ఆలోచించుకో!" అంది.

శాస్త్రి ఆమెను నిర్లక్ష్యంగా చూశాడు. "ఏమైనా పర్వాలేదు" అన్నాడు.

తమ ప్రయత్నం ఫలించలేదని తెలిసి రాబర్టు కోపంతో ఊగిపోయాడు. శాస్త్రి దగ్గరకు వచ్చాడు. "నీ కెంత కావాలో చెప్పు" అన్నాడు.

శాస్త్రి మాట్లాడలేదు.

"చూడు ప్రొఫెసర్! నా సంగతి నీకు తెలియదు. అనవసరంగా ప్రాణంమీదకు తెచ్చుకోకు" అన్నాడు.

శాస్త్రి మాట్లాడలేదు. రాబర్టు కత్తిని బయటకు తీశాడు. "నేను పది అంకెలు లెక్క పెడతాను. ఆలోగా నువ్వు ఆమోదాన్ని తెలపాలి. లేకపోతే మొండెం నుండి నీ తల వేరవుతుంది" అంటూ అంకెలు మొదలు పెట్టసాగాడు.

"వన్ ...."

శాస్త్రికి చాలా విచిత్రంగా అనిపించింది. తను కోయిలార్లకు, మిగిలిన ఆటవికులకు భయపడ్డాడు. కానీ తన ఊహ తారుమారయింది. ఎంతో స్నేహితుడుగా భావించే ఈశ్వరప్రసాదే తనను అంతం చేయిస్తున్నాడు.

"టూ ...."

రాబర్టు, శాస్త్రివైపు చూశాడు.

శాస్త్రి నిర్మలంగా కూర్చొని వున్నాడు. వాళ్ళకు ఆ

విషయం చెప్పటం కంటే ప్రాణాలు వదలటం మేలు.

అతని నిబ్బరం చూస్తోంటే రాబర్టుకు ఒళ్ళు మండి పోతోంది. తను విదేశీ ఏజంట్లకు ఆ మూలికలను నాలుగు రోజులలో అందిస్తానన్నాడు. కానీ మునిలోడు చూస్తే మంచి పట్టుమీద వున్నాడు. భయపెట్టినా లొంగడు. అలాంటివాడు బ్రతికుండటం అనవసరం.

"త్రీ....ఫోర్ ...."

అతడి స్వరం చావుబాకాలా వుంది.

"ఫైవ్ ...."

"............"

"నైన్    "

ఈశ్వరప్రసాద్ వాళ్ళిద్దర్ని మార్చి మార్చి చూస్తోన్నాడు. అతని అనుచరులు ఇద్దరూ స్పృహ కోల్పోయి స్తంభానికి వ్రేలాడుతోన్న జయకర్ ప్రక్కన నిలబడి వున్నారు.

అక్కడ జరిగే తతంగంతో తనకు యేమీ సంబంధం లేనట్టు మందిరం గోడకు చేరబడి చూయింగ్ గమ్ నవులుతోంది సుందరి.

"టెన్..." అన్నాడు రాబర్టు.

అతడి చేతిలోని కత్తి పైకి లేచింది.

శాస్త్రి కళ్ళు మూసుకొన్నాడు....

అంతా స్మశాన నిశ్శబ్దం ఆవరించింది....

దేశానికి ఎంతో ఉపయోగకరమైన మహామేధావిని అంతం చెయ్యటానికి రాబర్టు కత్తిని క్రిందకు దించబోయాడు.

క్షణంలో పదోవంతు ఆలస్యం అయితే ఏమయ్యేదో గాని "మిస్టర్! కత్తిని క్రింద పడేసి మర్యాదగా

చేతులు పైకెత్తు!" అన్న గర్జన వినబడి రాబర్టు వెనక్కి తిరిగాడు.

అంతే ఆశ్చర్యంగా మొహం పెట్టాడు.

ఈశ్వరప్రసాద్ కు జరుగుతోన్నది అర్థం కావటం లేదు.

"ఊఁ!" అందరూ చేతులు ఎత్తండి!"

రాబర్టు కత్తిని క్రింద పడేశాడు.

అపరకాళిలా పిస్తోలు పట్టుకుని వున్న మిత్రభానును భయం భయంగా చూశాడు.

## 14

గూడెం నాయకుడు కోపంతో పూనకం వచ్చినట్లు వూగిపోతున్నాడు. అతని అన్నేళ్ళ అనుభవంలో ఇలా ఎన్నడూ జరగలేదు. బలిజీవాలు మూడు తప్పించుకు పారిపోయాయి. దేవతకు కోపం వచ్చినట్లుంది. తమ గూడాలను సర్వనాశనం చేసేస్తుంది. ఎలాగయినా ఆ నాగరికులను పట్టుకు తీరాలి. దేవతను వాళ్ళ రక్తంతో తడపాలి. అప్పుడుగాని దేవత శాంతించదు.

పిచ్చిగా పరుగెడుతోన్న తనవాళ్ళందర్నీ వెనక్కి పిలిచాడు.

అందరూ నాయకుడి ముందు గుమిగూడారు. అందరి మొహాల్లోనూ, సిగ్గు....కోపం....అవమానం....మేళవించి వున్నాయి.

అందరూ సై అంటే సై అన్నారు.

"వచ్చిన నాగరికులు మామూలు వేటగాళ్ళు కాదు. మనమీద పగబట్టారు. మనల్ని తుదముట్టించేదాకా విశ్రమించరు. కాబట్టి వాళ్ళకన్నా ముందే మనం మేలుకోవాలి" నాయకుడు ఇంకా ఏదో చెబుతూన్నాడు.

అంతలో మరో గూడెం నాయకుడు, ఎరుకవంప ముందుకు వచ్చి, పెద్ద నాయకుడికి మోకరిల్లి ప్రమాణం చేశాడు.

"ఏం దొరా? కులాశానా?" అడిగాడు పెద్ద నాయకుడు.

"కులాశానేగాని దొరా! నాకు ఇప్పుడు ఇద్దరిమీద అనుమానం గుంది" అన్నాడు.

"విపులంగా చెప్పు!"

"ఇద్దరు మనవాళ్ళలాగానే కాన్నాళ్ళుగా మనతో మసిలారు దొరా! ఆళ్ళు ఈ మధ్యకాలంలో కనిపించటం లేదు."

పెద్దనాయకుడి భృకుటి ముడివడింది.

వెంటనే ఆరు గూడాల నాయకులూ అక్కడ సమావేశం అయ్యారు. కొన్ని గంటలలో, వాశిష్టశాస్త్రి, ఈశ్వర ప్రసాద్‌ల గురించి పూర్తి సమాచారం తెలిసిపోయింది.

వాళ్ళు యెందుకు వచ్చారో మాత్రం వాళ్ళకు అర్థం కాలేదు.

కాయిలార్ల దొర మాత్రం ఏదో అనుమానం వచ్చినట్లు మొహం పెట్టి ఎరుకవంప వయిపు తిరిగాడు. "నీకు పాము కరచినప్పుడు వాడిన వేళ్ళు యేమయ్యాయి? కాల్చేశావా?" అడిగాడు.

ఎరుకవంప మొహం తెల్లగా మారిపోయింది. "అవును, ఆటిని ఆడే తీసుకెళ్ళాడు". అతడి మనసులో ఆటవికుని వేషంలో వున్న వాశిష్టశాస్త్రి మెదిలాడు.

"రాకాశి ఏళ్ళు....రాకాశి ఏళ్ళను ....ఎత్తుకెళ్లారట" జనంలో గుసగుసలు ఆరంభమయ్యాయి. అందరికీ భయం

కరమయిన కోయిలామాత కనిపించింది.

ఆ మాలికలను అందరూ రాకాశీ వేళ్ళంటారు. అవి ఒక పెద్ద చెట్టు మొక్క వేళ్ళు. ఆ అతిపెద్ద చెట్టుకు కోయిలార్లు రాకాశీ చెట్టు అని పేరుపెట్టారు. దాని వేళ్ళు రాకాసి వేళ్ళయ్యాయి.

ఇంతలో మరొక మనిషి ముందుకు వచ్చాడు. "దొరా! మన దంతేశ్వరి మందిరంకాడ ఎవరో వుంటోన్నట్టు నాకు అనుమానం" అన్నాడు:

అంతే పెద్దదొర మొహం కందగడ్డలా తయారయ్యింది.

"ఒరేయ్! మనం ఈ రోజు చీకటేల ఆ మందిరాన్ని చుట్టబెడదాం. మీరంతా తయారవండి" అన్నాడు.

అందరూ తలలు ఊపారు.

అప్పుడు సమయం ఉదయం తొమ్మిది గంటలు దాటింది.

• • •

ఆ మైదానం ప్రక్కనే వున్న బండరాయి చాటున నక్కి కూర్చున్నాడు సత్తిబాబు.

వాళ్ళ భాష తనకు అర్థం కాకపోయినా వాళ్ళు మాట్లాడుకొనేది తమ గురించే—అని అర్థం చేసుకొన్నాడు సత్తిబాబు. వాళ్ళు అడవి అంతా గాలించి తమను మట్టుబెడతారు. అప్పటివరకు నిద్రాహారాలు కూడా మానేస్తారు. సత్తిబాబులో సన్నగా వణుకు ఆరంభమైంది.

ఎలాగయినా అక్కడ నుండి తప్పించుకోవాలి— ఎలా?

అతడికి వాళ్ళు మాట్లాడుకున్న అన్ని మాటలలోనూ

'దంతేశ్వరీదేవి' అన్న మాట ఒకటే అర్థమైంది.

ముందు తను అక్కడకు చేరుకోవాలి. తర్వాత జరగబోయేది చూడొచ్చు.

ఆ ఆలోచన రాగానే కనిపించిన దారిగుండా పరుగు మొదలుపెట్టాడు.

అరగంటయినా కాకుండానే అతడికి ఒక మందిరం కనిపించింది.

హుషారుగా అటువయిపు పరిగెట్టాడు సత్తిబాబు.

అక్కడి వాతావరణం చూసి అతడికి మతిపోయింది. మందిరంలో చాలామంది వున్నారు. అందర్నీ మిత్రభాను బెదిరిస్తోంది. ఒక్కనిముషం అలుపు తీర్చుకుని మిత్రభాను వెనక్కి చేరుకొన్నాడు.

## 16

మిత్రభాను—జయకర్‌ను బంధించిన పదినిముషాల తరువాత బయటకు వచ్చింది. ఇప్పుడు ఆమె అన్నిటికీ తెగించింది.

బయట బాగా ఎండ మొదలయింది.

మందిరం వెనుక అంతా గజిబిజిగా వుంది. ఆ వైపు వెళ్ళటానికి వీలులేదు. ధైర్యంచేసి గోడను ఆసరాగా చేసుకుని మందిరం ముందుకు వచ్చింది.

మందిరంలోంచి రాబర్టు అంకెలు లెక్కపెడుతోన్నాడు.

ఆమెకు జరుగుతోన్నది చూచాయిగా అర్థమవుతోంది.

మిత్రభాను పూర్తిగా మందిరం ముందుకు వచ్చింది. మందిరం బాగా ఎత్తులో వుంది. మందిరం అరుగు తన ఛాతీని దాటి పైకే వుంది. మిత్రభాను ఎవరికీ కనిపించటం

లేదు. అందరూ మందిరంలో జరిగే తతంగాన్ని చోద్యం చూసినట్లు చూస్తోన్నారు. మిత్రభాను మెట్లు ఎక్కి మందిరం అరుగును చేరుకుంది.

ఎదురుగా కనిపించిన దృశ్యం చూసి ఒక్క క్షణం ఊపిరి తీసుకోవటం మర్చిపోయింది.

ఎదురుగా రాబర్టు కత్తిపట్టుకు నిలబడ్డాడు.

వాశిష్టశాస్త్రి మౌనంగా వుండిపోయాడు.

రాబర్టు 'బెన్' అన్నాడు.

అంతే వెంటనే మిత్రభాను ఎలర్టయిపోయింది. రాబర్టును, కత్తి క్రింద పడెయ్యమని హెచ్చరించింది.

రాబర్టు కత్తి క్రింద పడేశాడు.

"అందరూ చేతులు పైకెత్తండి!" అంది.

అందరూ మౌనంగా ఆమె చెప్పినట్లు చేశారు.

మిత్రభాను జయకర్ వయిపు చూసింది.

అతడు అచేతనంగా స్థంభానికి వ్రేలాడుతోన్నాడు.

తల వెనుక నుండి రక్తం కారుతోంది. ముందు అతడికి మెలకువ రావాలి. అంతవరకూ అందర్నీ అదుపులో వుంచాలి. ఈలోగా మాస్టార్ని అలర్టు చెయ్యాలి అనుకొంది.

వాశిష్టశాస్త్రి ఇంకా కళ్ళు మూసుకొనే వున్నాడు. అతడు పూర్తి మెడిటేషన్లో వున్నాడు.

మిత్రభాను నోరు తెరవబోయింది.

ఈలోగా వెనుక చప్పుడయింది.

చటుక్కున వెనక్కి తిరిగింది. అదే ఆమె చేసిన పొరపాటు. అదనుకోసం చూస్తూ వున్న సుందరి, అమాంతం మిత్రభానుమీద పడింది. మిత్రభాను ఖంగు తింది.

ఈలోగా రాబర్టు రంగంలోకి దిగి సత్తిబాబును, జయకర్ ప్రక్కనే మరో స్తంభానికి కట్టేశాడు.

తర్వాత వాశిష్టశాస్త్రి దగ్గరకు వెళ్ళాడు. "ఏయ్! ముసలీ! ఇటు చూడు!" అన్నాడు.

వాశిష్టశాస్త్రి కళ్ళు తెరిచాడు.

ఎదురుగా వున్న మిత్రభానును చూశాడు. "అమ్మా! నువ్వు వీళ్ళకు దొరికిపోయావా....?" అన్నాడు బాధగా.

మిత్రభాను ఆయనవంక జాలిగా చూసింది. "అంకుల్!" అంది.

వాశిష్టశాస్త్రి కళ్ళలో నీళ్ళు నిలిచాయి.

ఆ దృశ్యం చూసి ఈశ్వరప్రసాద్ బుర్రలో ఒక ఆలోచన తళుక్కున మెరిసింది. అతడు ముందుకు వచ్చి శాస్త్రివయిపు చూశాడు.

శాస్త్రి అతడిని అసహ్యంగా చూస్తూ, "ఒరేయ్! ఇంత చేసి యేం బావుకుంటావురా?" అన్నాడు.

ఈశ్వరప్రసాద్ తెరలు తెరలుగా నవ్వాడు. "చూడు శాస్త్రీ! స్నేహితుడివన్న ఇదితోద్దీ నేను నీకు హాని తల పెట్టలేదు. ఇక నావల్ల కాదు. మంకుపట్టు మాని ఆ మూలికల విషయం పూర్తిగా మాకు చెప్పెయ్యి. ఆ మూలికలను మేమూ సంపాదించగలము. కానీ నీకు వాటి సంగతి పూర్తిగా తెలుసు. అవి ఏ చెట్టు వేళ్ళో, వాటితో కల్చర్ ఎలా తయారుచెయ్యాలో—ఆ కల్చర్ని యెలా వుపయోగించాలో అన్నీ నీకు తెలుసు. అందుకే నిన్ను ఇంత బ్రతిమాలుతున్నాము" అన్నాడు.

శాస్త్రి మాట్లాడలేదు.

"నీ చేత యెలా మాట్లాడించాలో నాకు బాగా

తెలుసు" అంటూ మిత్రభాను దగ్గరకు నడిచాడు.

మిత్రభాను అతడిని భయం భయంగా చూసింది.

అతడు ఆమె చీరను లాగేశాడు.

మిత్రభాను అదిరిపడింది. "అంకుల్!" అంది అతడిని బ్రతిమాలుతూ.

ఈశ్వరప్రసాద్ కరగలేదు. ఆమె జాకెట్‌ను చింపేశాడు.

ఇప్పుడు మిత్రభాను పట్టి బ్రా, పెట్టీకోటులతో మాత్రమే వుంది.

ఆమెను దొరకపుచ్చుకుని శాస్త్రి వయిపు చూశాడు ఈశ్వరప్రసాద్.

"ఒరేయ్! ఆ పసిపిల్లను యేమీ చెయ్యకురా!" బ్రతిమాలుతున్న ధోరణిలో అడిగాడు శాస్త్రి.

ఈశ్వరప్రసాద్ వికటంగా నవ్వాడు. "ఎందుకు చెప్పు మొండికేస్తావ్? చెప్పేయ్" అన్నాడు.

"దుర్మార్గుడా! ఇంతకు యింతకూ అనుభవిస్తావ్!"

"శాపనారాలు తరువాత! ఒరేయి, వాటి గురించి చెబుతావా లేకపోతే దీని జీవితం ముక్కలు చింపిన విస్తరి చేసెయ్యనా?" అని అరచి మిత్రభానువయిపు చూశాడు.

ఈలోగా వెనుక నుండి హెచ్చరిక వినిపించి అవాక్కయిపోయాడు.

## 17

శేఖర్ కళ్ళు తెరచి చూశాడు.

చుట్టూ చాలా మంది స్పృహ తప్పి పడిపోయి వున్నారు.

అతడికి జరిగింది లీలగా గుర్తొచ్చింది.

ఏదో స్మోక్ బాంబులాంటిది మైదానం మధ్య పడింది. ఆ చప్పుడుకి తనను నరకబోతున్న మనిషి ఉలిక్కి పడ్డాడు. మెడమీద పడాల్సిన కత్తి క్రిందకు వాలి పోయింది. అతడు స్పృహతప్పి క్రింద పడిపోయాడు. అతడితో బాటే తనకూ స్పృహ తప్పింది. ఇప్పుడు మెలకువ వచ్చింది.

సత్తిబాబు కోసం, సుందరి కోసం చూశాడు. అక్కడ ఇద్దరూ లేరు. "ఏమయిపోయారు? స్మోక్ బాంబును యెవరు విసిరేరు?" ఇటువంటి సందేహాలు ఒక దాని వెనుక మరొకటి కలిగాయి. "ఆలోచిస్తూ కూర్చుంటే ప్రమాదం ముంచుకురాగలదు. పారిపో!" అని మనసు తొందర పెట్టింది.

శేఖర్ లేచి నిలబడ్డాడు.

జేబుల్లో చేతులు జొనిపాడు.

అదృష్టం.... జేబులో పిస్తోలు అలానే వుంది. కంటికి కనిపించిన తోవగుండా నడవటం ఆరంభించాడు.

రాత్రంతా నిద్ర లేకపోటంవల్ల కళ్ళు మండుతూ న్నాయి. స్మోక్ బాంబు ప్రభావంవల్ల ఒళ్ళు తూలు తోంది. అయినా అతను వాటిని లక్ష్యపెట్టకుండా ముందుకు సాగిపోతోన్నాడు.

దాదాపు గంట పైచిలుకు నడిచాడు.

దూరంగా యేదో మందిరం కనిపిస్తోంది.

అటువైపు అడుగులు వేశాడు.

పది నిముషాలలో మందిరాన్ని చేరుకొన్నాడు.

మందిరము మీద నుండి మాటలు వినిపిస్తోన్నాయి.

ఎందుకయినా మంచిదని శేఖర్ గోడవారగా

పాక్కుంటూ మందిరం ముందుకు వచ్చాడు.

అక్కడి దృశ్యాన్ని చూసి కొయ్యబారిపోయాడు.

ఎదురుగా తన తండ్రి నిలబడి వున్నాడు.

అతడి యెదురుగా మిత్రభాను చేతులు జోడించి వణుకుతూ నిలబడింది. ఆమె వట్టి లంగా, బ్రాలతో మాత్రమే వుంది.

"నన్నేమీ చెయ్యకండి" ప్రాధేయపడుతోంది మిత్ర భాను.

అరుగుమీద వున్న స్తంభాలకు జయకర్‌ను, సత్తి బాబును కట్టేశారు. వాళ్ళకు కొంచెం దూరంలో, ఇద్దరు ఆటవికులు నిలబడివున్నారు.

శేఖర్ పళ్ళు పటపట కొరికాడు. తను మిత్రభాను మీద మోజుపడ్డాడు. నిజమే, కానీ ఆమెను తన తండ్రే బాధ పెడుతోంటే చూడలేకపోయాడు శేఖర్.

అప్పటివరకు మిత్రభానుమీద అతడి కున్న అభి ప్రాయం మారిపోయింది. ఆమెమీద జాలి యేర్పడింది.

అక్కడకు అంతమంది ఎలా వచ్చారో అర్థంకావటం లేదు.

"ఒరేయ్ శాస్త్రి! వాటి గురించి చెబుతావా? లేక పోతే దీని జీవితం కుక్కలుచింపిన విస్తరి చేసెయ్యనా!" అని అరుస్తోన్నాడు ఈశ్వరప్రసాద్.

శేఖర్ నెమ్మదిగా స్తంభాల దగ్గరకు వెళ్ళాడు.

తను యిప్పుడు అరుగు వార వున్నాడు. చేతులు పైకెత్తాడు. జయకర్ చేతులు తగిలాయి. కట్లు యూడదీశాడు. తర్వాత నెమ్మదిగా సత్తిబాబు దగ్గరకు వచ్చి అతని కట్లను కూడా యూడదీశాడు.

శేఖర్‌ను మెచ్చుకోలుగా చూశాడు సత్తిబాబు.

వెంటనే ప్రక్కనున్న ఈశ్వరప్రసాద్ అనుచరులనూ గొంతు పట్టుకు క్రిందకు వంచేశాడు. ఆ లోగా శేఖర్ అరుగుమీదకు వచ్చాడు. చేతిలోని పిస్తోలును తండ్రికి గురి పెట్టి "మిస్టర్ ఈశ్వరప్రసాద్! మర్యాదగా ఆమెను వదిలి ప్రక్కకు తప్పుకో" అన్నాడు.

ఈశ్వరప్రసాద్ కొడుకు వయిపు ఆశ్చర్యంగా చూశాడు "నాన్నా! నువ్వు యిక్కడకు వచ్చావా?" అన్నాడు ఆందోళనగా.

"ఛ! నన్నలా పిలవకు" అన్నాడు శేఖర్ అసహ్యంగా.

ఈలోగా సత్తిబాబు అనుచరుల భరతం పట్టి అక్కడకు వచ్చి శేఖర్ ప్రక్కన నిలబడ్డాడు. "ఒరేయ్! నాకు ఆ పిస్తోలు యిచ్చి వాళ్ళందర్నీ కట్టించేయ్" అన్నాడు.

శేఖర్ అతడికి పిస్తోలందించి, రాబర్టునూ, ఈశ్వర ప్రసాద్‌నూ, సుందరినీ, యిద్దరు అనుచరులనూ కట్టి పడేశాడు.

"ఒరేయ్, వాడిని నమ్మకురా?" అన్నాడు ఈశ్వర ప్రసాద్.

శేఖర్ తండ్రివయిపు అసహ్యంగా చూశాడు.

తరువాత సత్తిబాబువయిపు చూశాడు. అంతే ఒక్కసారి గుండె ఆగినట్లయింది. సత్తిబాబు పిస్తోల్‌ను తనకు గురిపెట్టాడు. "ఒరేయ్, ఏంట్రా యిది?" అన్నాడు.

సత్తిబాబు వికటంగా నవ్వాడు. "ముందు దాన్ని కూడా కట్టెయ్యి!" అన్నాడు మిత్రభాను వయిపు చూపించి.

శేఖర్ కళ్ళలో నీళ్ళు తిరిగాయి, తండ్రి అలాంటి వాడు, ఆప్తుడని నమ్మిన మిత్రుడు యిలా ప్రవర్తిస్తోన్నాడు.

"నిన్నే!" గద్దించాడు సత్తిబాబు.

శేఖర్ అయిష్టంగానే మిత్రభాను వయిపు తిరిగాడు. మిత్రభాను వెంబేలెత్తిపోయింది. ఒక గండం గడిచిందంటే మరోటి దాపురించింది. సత్తిబాబు అలాంటి వాడని ఆమె యేనాడూ ఊహించలేదు. అతడు చాలా సార్లు, వాశిష్టశాస్త్రి దగ్గరకు రాగా తనూ చూసింది.

"సారీ!" అంటూ మిత్రభాను చేతులు కట్టేశాడు శేఖర్.

సత్తిబాబు అందరివంకా వికృతంగా చూశాడు. తర్వాత వాశిష్టశాస్త్రి వయిపు తిరిగి "మాస్టారూ! మీరంటే నా కెంతో గౌరవం. ఆ గౌరవాన్ని నిలబెట్టుకుంటారనుకుంటాను" అన్నాడు.

శాస్త్రి మనసు అప్పటికే చిత్రవధ అనుభవించి వుంది. ఆయన తన చుట్టూ తిరిగే సత్తిబాబే తనను ఇలా ఇబ్బంది పెడతాడని ఊహించలేదు. అందుకే నోటమాట రాక మౌనంగా వుండిపోయాడు.

"అయితే నా గదిలో దూరి. మా మాటలన్నీ విన్నది నువ్వేనన్న మాట" అన్నాడు రాబర్టు. అతడి మనసు కుతకుత లాడిపోతోంది. అతడికి శేఖర్ మీద పీక మొయ్యా కోపం వచ్చింది. ఆ సమయంలో శేఖర్ గానీ అక్కడకు రాకుండా వుంటే ఈ పాటికి వాళ్ళ రహస్యం తెలిసిపోను.

సత్తిబాబు అదోలా నవ్వేడు. "ఒక్క నీ మాటలే కాదు. శాస్త్రిగారు తన ప్రయాణం సంగతి జయకర్ తో

చెప్పుతున్నప్పుడే నేను వాళ్ళ సంభాషణను పొంచి విని మా బాస్‌కు చెప్పాను" అన్నాడు.

"ఎవరు మీ బాస్, నాగన్నేనా?" అన్నాడు రాబర్టు.

సత్తిబాబు ఒక్కక్షణం ఉలిక్కిపడ్డాడు. అయినా భావం పైకి కనపడనీయకుండా "గుడ్! బాగానే ఊహించావు" అన్నాడు.

ఈసారి రాబర్టు పెద్దగా నవ్వాడు. "ఒకేయ్! వక్ర కుంతా, ఆ నాగన్నగాడిని ఈ చేతులతోనే నరికి పారేశాను. నువ్వెంత...." అన్నాడు.

రాబర్టు ఊహించినట్లు సత్తిబాబు కంగారుపడలేదు. "చాలా థాంక్స్! ఎలాగూ, ఆ పని నేనే చెయ్యాలనుకున్నాను. నువ్వు చేసిపెట్టావు" అన్నాడు.

రాబర్టు పళ్ళు నూరాడు. "నువ్వు ఎలా తప్పించుకుంటావో చూస్తాను" అన్నాడు.

"ఏడిశావు! ఇప్పుడు మీరంతా నా బందీలు. నేను మహారాజును" అన్నాడు.

కానీ జయకర్‌ను, తనతోపాటే బంధవిముక్తుడిని చేశాడని అతనికి తెలియదు.

అతను అలా అంటూన్నప్పుడే జయకర్‌కు మెలకువ వచ్చింది. ఒక్కక్షణంలో పరిస్థితిని ఆకళింపు చేసుకొని సత్తిబాబుమీద పడ్డాడు. సత్తిబాబు ఇలా జరుగుతుందని వూహించలేదు—గాభరాపడిపోయాడు.

క్షణాల్లో పరిస్థితి తారుమారయ్యింది.

సత్తిబాబును స్తంభానికి బిగించి కట్టేశారు.

"మనం తొందరగా బయలుదేరాలి. కాసేపట్లో ఆటవికులు అడవి అంతా వెదుకుతూ యిక్కడికి రావచ్చు"

అన్నాడు శేఖర్ ఖంగారుగా.

"మీరు ఎక్కడికీ పోలేరు. వాళ్ళు ఈపాటికి బయలు దేరి వుంటారు" అన్నాడు సత్తిబాబు.

వాళ్ళు అతడి మాటను పట్టించుకోలేదు.

"మాస్టారూ! బయలుదేరండి!...." అన్నాడు జయకర్.

మిత్రభాను బట్టలు వేసుకుంది. మందిరం ప్రక్కనున్న గూటి దగ్గరకు వెళ్ళి కిట్‌ను బయటకు తీసుకు వచ్చింది.

ముందు వాశిష్టశాస్త్రి, తర్వాత జయకర్, శేఖర్, మిత్రభానులు మందిరాన్ని వదలి బయటకు వచ్చారు.

"మనం వెళ్ళి, వీళ్ళ సంగతి పోలీసులకు చెబుదాం. అప్పటివరకూ వీళ్ళు ప్రాణాలతో వుంటే అదృష్టవంతులు. లేకపోతే చేసిన పాపానికి శిక్ష అనుభవిస్తారు" అన్నాడు శాస్త్రి.

"మీరు యిక్కడే వుండండి!" అని వాశిష్టశాస్త్రి ముందుకు వెళ్ళాడు. అరగంటలో తిరిగివచ్చాడు—తను దాచిన రాశాశి వేళ్ళతో.

అతడు యెక్కడకు వెళ్ళాడో జయకర్ గ్రహించాడు.

# 18

సాయంకాలం ఆరుగంట లయింది.

అడవంతా సందెచీకట్లు అలుముకొంటున్నాయి.

శాస్త్రి బృందం నెమ్మదిగా అడుగులు వేస్తూ ముందుకు వెళుతోంది.

"మాస్టారూ! ఇప్పటికి మనం యెంత దూరం వచ్చుంటాం?" అడిగాడు జయకర్.

"మందిరము నుండి యెనిమిది మైళ్ళ పైచిలుకే వచ్చుంటాం."

"అంకుల్! మనకు ప్రమాదం తప్పినట్లేనా?" అడిగింది మిత్రభాను.

"మనం ఆటవికులను, తక్కువగా అంచనా వెయ్యకూడదు. శేఖర్ చెప్పిందాన్నిబట్టి చూస్తే పరిస్థితి చాలా తీవ్రరూపంలో వుందని చెప్పాలి. ఇప్పుడు ఆటవికులంతా గుంపులుగా మారిపోయి వేట మొదలెడతారు. వాళ్ళది నాగు కంటే భయంకరమయిన పగ" శాస్త్రి అలా చెబుతూండగానే దూరంగా ఎవరో కదుల్తోన్న శబ్దమయింది.

"రండి ప్రక్కకు పోదాం. ఎవరో వస్తోన్నట్లున్నారు" అన్నాడు జయకర్.

శాస్త్రి పెదవి విరిచాడు. "లాభం లేదు. వాళ్ళు మనని చూసేశారు" అన్నాడు.

"అయితే ఇప్పుడేం చెయ్యాలి?" భయంగా అడిగింది మిత్రభాను.

"ఎటాక్" అన్నాడు శాస్త్రి.

అంతే జయకర్, శేఖర్‌లు పిస్తోళ్ళు బయటకు తీశారు.

"జయకర్! ప్రాణహాని జరగనివ్వకండి. ప్రమాదం లేనిచోట కాల్చండి. వీలుంటే బెదిరించండంతే!" అన్నాడు శాస్త్రి.

జయకర్ తల వూపాడు.

అప్పటికే శేఖర్ తన తుపాకీకి పని చెప్పాడు.

అంతే! దూరంగా ఆటవికులు పరుగెత్తుతోన్న శబ్దం—

"పారిపోతోన్నారు........" అన్నాడు శేఖర్ హుషారుగా!

"అమ్మయ్య" అంది మిత్రభాను.

శాస్త్రి మొహంలో ఆందోళన స్పష్టంగా కనిపిస్తోంది. "వాళ్ళని అనవసరంగా రెచ్చగొట్టావేమో!" అన్నాడు.

"పారిపోయారుగా మాస్టారూ!...." అన్నాడు శేఖర్.

"కాదు! వాళ్ళు తక్కువమంది వుండివుంటారు. మన దగ్గరున్న మారణాయుధాల్ని చూసి, తమవాళ్ళను పిలుచుకురావటానికి వెళ్ళుంటారు. మనం వెళ్ళేలోయే దారిలో కాపు కాస్తారు" అన్నాడు శాస్త్రి.

"ఇప్పుడెలా?...." అడిగాడు జయకర్ కంగారుగా.

"మన ప్రాణాలు పోక తప్పవు. కానీ నా దగ్గర వున్న రాకాసి వేళ్ళను సురక్షితంగా మన యూనివర్సిటీకి చేర్చలేకపోతున్నాననే, నా బాధ" అన్నాడు శాస్త్రి.

అంతలో శేఖర్ మాస్టారి ముందుకు వచ్చాడు "సార్! నేను అటవికుల దృష్టిని మళ్ళిస్తాను. మీరు త్వరగా వెళ్ళిపోండి! అడవి చివర వున్న సంబరాల కొలనుకు కొంచెం అవతలగా నా జీప్ వుంది. దానిమీద మీరు వెళ్ళిపోండి" అన్నాడు.

శాస్త్రి అతనిని ఆప్యాయంగా చూశాడు. "వద్దు నాయనా! అది చాలా ప్రమాదకరమయిన పని. ఇంత చేసినా మేము సురక్షితంగా వుంటామని నమ్మకం లేదు. చస్తే నలుగురూ కలిసే చద్దాం! పారిపోతే నలుగురూ కలిసే

పారిపోతాం!" అన్నాడు.

మిగిలిన యిద్దరూ ఆయన వాదననే బలపరిచారు.

శేఖర్ ఇక మాట్లాడలేకపోయాడు.

మళ్ళీ నల్గురూ కలసి ముందుకు సాగిపోయారు.

రాత్రి పదవుతోందనగా సంబరాల కొలనును చేరుకొన్నారు. అప్పటివరకూ వారి ప్రయాణానికి ఏ రకమైన అవరోధమూ ఏర్పడలేదు. త్రోవలో ఆటవికులు ఎవరూ తారసపడలేదు.

ఇంకో మైలుదూరం వెళితే ప్రమాదం తప్పిపోయినట్లే.

అప్పుడే అనుకోని సంఘటన జరిగిపోయింది—

నడుస్తూన్న వాడల్లా శాస్త్రి ఒక్కసారి ఆగిపోయాడు—

సంబరాల కొలను వయిపు చూశాడు.

పౌర్ణమి వెళ్ళి నాలుగు రోజులయినా వెన్నెల తగ్గలేదు. ఆ వెలుగులో శాస్త్రి కొలను వయిపు చూపించాడు.

కొలనులో నీరు అలలు అలలుగా కదులుతోంది.

"ఏమిటి అంకుల్" అంది మిత్రభాను.

"వాళ్ళు కొలనులో వున్నారు. మనం ముందుకు వెళితే వాళ్ళకు దొరికిపోతాం. ఒక్క కొలనులోనే కాదు. ఈ చుట్టుప్రక్కల కూడా వాళ్ళు కాపుకాచి వుంటారు" అన్నాడు శాస్త్రి.

"మరి ఇప్పుడెలా?" అడిగారు మిగిలిన ముగ్గురూ ఒక్కసారిగా.

"ఈ త్రోవకు అటువయిపున చిన్న సెలయేరులాంటి ప్రవాహం వుంది. మనం దానిలోంచి నడిచి దాదాపు అరమైలు వెళితే, మళ్ళీ త్రోవ వస్తుంది. నాకు అదొ

క్కుతే మార్గంలా కనిపిస్తోంది" అన్నాడు శాస్త్రి.

"మరింకేం మాస్టారూ! పదండి అటు పోదాం" అన్నాడు శేఖర్.

శాస్త్రి నిర్లిప్తంగా నవ్వాడు. "అది అంత సులువు కాదు. దాంట్లో మొసళ్ళు వుంటాయి. వాటిని తప్పించుకుని ముందుకు వెళ్ళటం కష్టం" అన్నాడు.

"పర్వాలేదు సార్. వాటికంటే వీళ్ళే భయంకరులు సార్. ముందు నడవండి" అన్నాడు శేఖర్.

"అందరూ క్రింద కూర్చోండి. నెమ్మదిగా దేక్కుంటూ అక్కడకు వెళదాం" అన్నాడు శాస్త్రి. అలా అంటూన్నప్పుడు వాళ్ళ తలలమీద నుండి కస్సున శబ్దం చేస్తూ కొన్ని బరిసెలు వెళ్ళిపోయాయి.

పావుగంట తర్వాత సెలయేరును వారు చేరుకొన్నారు.

ముందు శాస్త్రి నీటిలో దిగాడు. నీరు మోకాలు కూడా దాటదు తర్వాత మిగిలిన ముగ్గురూ దిగారు. అందరి చేతుల్లోనూ పదునయిన కత్తులున్నాయి.

నీరు చల్లగా వుంది.

నీటిలోంచి నడిచేటప్పుడు చప్పుడు రాకుండా జాగ్రత్తగా నడుస్తున్నారు.

దాదాపుగా ఆ ప్రవాహాన్ని దాటేసినట్లే.

అంతలోనే శేఖర్ ఒక్కసారి ఆగాడు.

అతడికి చిన్న మత్తులాంటిది ఆవరించింది. ఇక ముందుకు నడవలేక నీటిలో 'దబ్'మని పడిపోయాడు.

"ఏం జరిగింది?" అని శాస్త్రి అటువైపు చూశాడు.

అప్పుడు గమనించారు ముగ్గురూ.

శేఖర్ ఎడమకాలు చాలా భాగం తెల్లగా మెరు

స్తోంది.

జరిగింది గ్రహించాడు శాస్త్రి.

“మైగాడ్... త్వరగా రండి!” అంటూ శేఖర్ను పైకి లేవదీయమన్నాడు.

జయకర్ అతడిని లేపి భుజంమీద వేసుకొన్నాడు.

ముగ్గురూ పరుగులాంటి నడకతో జీపును చేరుకొన్నారు. కొమ్మలను తప్పించి, జయకర్ డ్రైవింగ్ సీటులో కూర్చున్నాడు—నెమ్మదిగా ఇంజన్ స్టార్టు చేశాడు. శాస్త్రి మిత్రభాను వెనుక కూర్చున్నారు.

శేఖర్ను నెమ్మదిగా పడుకోబెట్టారు.

జయకర్ జీపును ముందుకు వురికించాడు.

అప్పుడు మొదలయింది వెనుకనుంచి దాడి.

బాణాలు, బరిసెలు వచ్చి జీపు వెనుక భాగానికి తగులుతోన్నాయి.

అయిదునిముషాలలో జీపు వాళ్ళ దాడినుండి తప్పించుకొని ముందుకు పోయింది.

మిత్రభాను కిట్లోంచి సిరంజితీసి శేఖర్కు ఇంజక్టు చేసింది. తర్వాత కాలుకు బేండేజి కట్టింది.

“మైగాడ్! మొసలి అలా మాంసాన్ని తినేసినా యెలా వూరుకొన్నాడో” అంది ఆశ్చర్యంగా.

* * *

శేఖర్ కళ్ళు తెరిచాడు.

సంద కిరణాలు అతడి మొహంమీదపడి ప్రతిఫలిస్తోన్నాయి.

శేఖర్ చుట్టూ చూశాడు తను హాస్పిటల్లో వున్నట్లు గ్రహించాడు. అతడికి జరిగింది లీలగా గుర్తొచ్చింది. నీటిలో సొమ్మసిల్లి పడిపోవటందాకానే అతడికి

తెలుసు.

తర్వాత జరిగింది మిత్రభాను చెప్పింది.

"తెల్లవారుజాము నాలుగుగంటలకు మనం ఇక్కడకు వచ్చాము వెంటనే నిన్ను హాస్పిటల్‌లో అడ్మిట్ చేశాము. కానీ సారీ! నీ కాలు తీసేయాల్సి వచ్చింది" అంది మిత్రభాను. అలా చెబుతోన్నప్పుడు ఆమె కళ్ళల్లో నీళ్ళు నిండాయి.

ఆ నీరు చూసి శేఖర్ చలించిపోయాడు. అతడు జీవితంలో నిజమైన అభిమానాన్ని మొదటిసారిగా రుచి చూస్తోన్నాడు. "పోనీ భానూ! కాలుపోతే పోయింది. మీ అందరి అభిమానం దక్కింది. అయినా నేను గతంలో చేసిన తప్పులకు ఇది శిక్ష" అన్నాడు శేఖర్.

అంతలో జయకర్ అక్కడకు వచ్చాడు. "గుడ్ మార్నింగ్! మెలుకువ వచ్చిందన్నమాట. ఎలా వుందిప్పుడు" అన్నాడు ఆప్యాయంగా.

"బాగానే వుంది!"

"గుడ్ న్యూస్! మనను వైస్ ఛాన్సలర్ గారు ప్రత్యేకంగా అభిమానించటానికి వస్తోన్నారు. తర్వాత శేఖర్ పూర్తిగా కోలుకున్నాక, మాస్టారుతో బాటు మన ముగ్గురికీ కూడా సన్మానం చేస్తారుట" అన్నాడు హుషారుగా.

"మాస్టారు ఏరీ?" అన్నాడు శేఖర్.

"ఎక్కడ! ఆయన డిపార్టుమెంటునుండి బయటకు రావటానికే లేదు. ఒకటే జనప్రవాహం" అన్నాడు జయకర్.

అంతలోనే శాస్త్రి లోపలకు వచ్చాడు. శేఖర్‌ను పలకరించాడు. "ఒక బాడ్ న్యూస్! పోలీసులు దంతే

కాళీదేవి మందిరానికి చేరుకొనేసరికి సత్తిబాబును మిగిలిన వాళ్ళనూ, అటవికులు నరికేశారట. పోలీసులకు మొండాలూ, తలలూ విడివిడిగా దర్శనమిచ్చాయట. శవాలను అర్ధరాత్రిలోగా తీసుకువస్తారట" చెప్పాడు శాస్త్రి.

వారిని అభినందించటానికి యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ లోపలకు వచ్చాడు.

అప్పుడే ఆవరించుకొన్న చీకట్లను పారదోలటానికి మేఘాలమధ్యనుండి బయటకు వచ్చాడు జాబిల్లి.

—: ఐ పో యిం ది :—